జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :173 | పేజీలు 8 | వెల : 5 | మార్చి 07 శుక్రవారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## 10 నుంచి 'బీసీ' స్వయం ఉపాధి యూనిట్లకు దరఖాస్తుల స్వీకరణ

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినందున రాష్ట్రంలో అమలవుతున్న బీసీ సంక్షేమ పథకాల యూనిట్ల ఏర్పాటుకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత ,జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ఈ నెల పదో తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి పట్టభద్రులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గత నెల మూడో తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడం, ఫలితాలు కూడా వెలువడడంతో ఎన్నికల కోడ్ ముగిసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఎన్నికల కోడ్ ఫలితంగా ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలోనూ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాట్లకు దరఖాస్తుల స్వీకరణ నిలిపేశామన్నారు. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణా, ఎన్టీఆర్, కృష్ణా, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు చెందిన లబ్ధిదారులంతా ఈ నెల పదో తేదీ నుంచి ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా రుణాల మంజూరుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి, త్వరితగతిన యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత ఆ ప్రకటనలో కోరారు.

# సమయాన్ని సద్వినియోగం చేసుకోవడమే కీలకం

**చేయగలిగే పనులపైనే దృష్టి పెట్టాలి**

**అప్పుడే రాష్ట్రం మరింత వృద్ధిలోకి..**

**సీఎం చంద్రబాబుకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి సూచన**

**ఏపీ భవిష్యత్ మార్చాలన్నదే నా కల**

**అందుకే భారీ లక్ష్యాలన్న చంద్రబాబు**

**మాజీ మంత్రి దగ్గుబాటి రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ**



'చంద్రబాబునాయుడు పరిపాలనాదక్షుడు అనడంలో సందేహం లేదు. ఆయన అభివృద్ధి కాముకుడు. ఆలోచనలు కూడా మంచివి. ఐతే అవి చాలా ఎక్కువగా ఉంటాయి. అదే సమస్య. మనం ఉన్న సమయాన్ని, మనకిచ్చిన అవకాశాన్ని గుర్తు పెట్టుకుని.. ఆ పరిధిలో చేయదగిన వాటిపై ఎక్కువగా దృష్టిపెడితే రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నా' అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు సూచించారు.

**విశాఖపట్నం:** 'చంద్రబాబునాయుడు పరిపాలనాదక్షుడు అనడంలో సందేహం లేదు. ఆయన అభివృద్ధి కాముకుడు. ఆలోచనలు కూడా మంచివి. ఐతే అవి చాలా ఎక్కువగా ఉంటాయి. అదే సమస్య. మనం ఉన్న సమయాన్ని, మనకిచ్చిన అవకాశాన్ని గుర్తు పెట్టుకుని.. ఆ పరిధిలో చేయదగిన వాటిపై ఎక్కువగా దృష్టిపెడితే రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నా' అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు సూచించారు. రాష్ట్రాన్ని బాగుచేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని.. పార్టీలకు అతీతంగా అందరూ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. 'సభలో వ్యాఖ్యాత మన రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులన్నీ చెబుతున్నారు. ఆ లెక్కలు చెప్పకండి. పక్కనే నిర్మలా సీతారామన్ వింటారు. వీళ్లకు అన్నీ బాగున్నాయి.. ఇంక మన నిధులతో పని లేదనుకుంటారు' అని చమత్కరించారు. కేంద్ర సాయం తీసుకుని మన తక్షణ అవసరాలకు ప్రాధాన్యమిచ్చి, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో తీసుకెళ్లాలని కోరారు. మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం తెలుగు ప్రతిని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఆంగ్లప్రతిని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆవిష్కరించారు. గురువారం విశాఖలోని గీతం వర్సిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ 'చంద్రబాబు మాతృభాషలో విద్యాబోధన జరగాలని సూచించడం చాలా సంతోషం. పదో తరగతి వరకు మాతృభాషలోనే బోధన సాగాలి. ప్రభుత్వ ఉత్తరప్రత్యుత్తరాలన్నీ తప్పనిసరిగా తెలుగులోనే ఉండాలి. ఇది అమలయ్యేలా చంద్రబాబు చొరవ తీసుకుంటారని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. తమ అనుభవాల్ని తర్వాత తరానికి అందించాలన్న స్ఫూర్తిని అందిపుచ్చుకుని దగ్గుబాటి ఈ పుస్తకం రాయడం, ప్రపంచచరిత్ర పరిణామక్రమాన్ని సరళమైన భాషలో సామాన్యులకు అర్థమయ్యేలా తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వంరావుల ఆత్మీయ ఆలింగనం సోషల్ మీడియా పరిణామాలు ఇప్పుడు అనుభవిస్తున్నారు'సోషల్ మీడియాను అదుపులో పెట్టకపోతే వచ్చే పరిణామాలేంటో ఆంధ్రప్రదేశ్‌లో చూశారు. ఏపీలో సోషల్ మీడియాను ఎలా వాడుకున్నారు? ఏం చేశారో చూశారు. దాని పరిణామాలు ఇప్పుడు కొంత మంది అనుభవిస్తున్నారు



## గోదాముల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు

### రేషన్ బియ్యం స్మగ్లింగ్ పై ప్రత్యేక దర్యాప్తు ఆరా

### ఎపి పౌరసరఫరా శాఖ నాదెండ్ల మనోహర్

అమరావతి,: స్టాక్ పాయింట్లుగా ఉన్న బఫర్ గోదాముల్లో ఎఐ సిసి కెమెరాల ఏర్పాటు చేశామని ఎపి పౌరసరఫరా శాఖ నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ బియ్యం స్మగ్లింగ్ పై ప్రత్యేక దర్యాప్తు బృందం పని చేస్తోందని అన్నారు. నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ.. 18 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసేలా గోదాములు ఉన్నాయని, ప్రైవేటు గోదాముల్లో జరుగుతున్న అవకతవకలు బయటపడ్డాయని చెప్పారు. మచిలీ పట్నంలోని జెఎస్ గోదాముల్లో స్టాక్ తగ్గిందని గుర్తించి, రూ. 1. 70 కోట్లు జరిమానా కూడా వేశామని తెలియజేశారు. మరో రూ. 1.67 కోట్లు జరిమానా కట్టాలని నోటీసులు కూడా జారీ చేశామన్నారు. బేతంచర్లలోని గోదాములో 637 మెట్రిక్ టన్నుల సరకు తగ్గినట్టు గుర్తించామని వివరించారు. వీరందరిపైనా క్రిమినల్ కేసులతో పాటు బ్లాక్ లిస్టులోనూ పెట్టామని, పిడిఎస్ గోదాములపై పౌరసరఫరా శాఖ చాలా సంస్కరణలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రతినెలా

గోదాములను తనిఖీ చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చామన్నారు. గతంలో పెద్ద ఎత్తున పిడిఎస్ బియ్యం అక్రమాలు జరిగాయని, వీటన్నిటిపైనా ప్రక్షాలన చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## కమిషన్ల కక్కుర్తితోనే ఎస్ఎల్‌బిఎసి ప్రమాదం

### ప్రమాదానికి ప్రభుత్వానిదే బాధ్యత: కెటిఆర్




**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇంకొంతమంది మంత్రులు కమిషన్ల కోసం కక్కుర్తి పడడంతోనే ఎస్.ఎల్.బి. సి టన్నెల్ ప్రమాదం జరిగిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు ఆరోపించారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటించిన రెండు నివేదికలు ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ తమ సొంతలాభం కోసం టన్నెల్ పనులు కొనసాగించి ఎనిమిది మందిని బలిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా చేయడంతో పాటు ఎనిమిది కుటుంబాల్లో ఎడతెగని శోకానికి కారణమైన ప్రమాదానికి రాష్ట్ర కేబినేట్ బాధ్యత వహిచాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టన్నెల్ పనులు చేస్తున్న జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ 2020లో అంబర్గ్ టెక్ ఏజి అనే సంస్థతో టన్నెల్ ప్రాంతంలో ఓ సర్వే నిర్వహించారని చెప్పారు. టన్నెల్ సిస్మిక్ ప్రెడిక్షన్ (టిఎస్‌పి) సర్వే చేసి మొన్నటి ప్రమాదాన్ని 2022లోనే అంబర్గ్ టెక్ ఏజి ఊహించి హెచ్చరించిందని అన్నారు. టన్నెల్‌లోని 13.88 కి.మీ నుండి 13.91 కి.మీ మధ్య ఫాల్ట్ జోన్ ఉందని స్పష్టంగా చెప్పారని, ఆ ప్రాంతంలోని రాళ్లు ధృడంగా లేకపోవడంతో పాటు నీటి లీకేజీలు భారీగా ఉన్న సంగతిని హైలెట్ చేశారని తెలిపారు. ఆ రిపోర్ట్‌లో ఉన్నట్టుగానే మొన్నటి ప్రమాదం ఫాల్ట్ జోన్‌లోనే జరిగిందని అన్నారు. 2022లోనే జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్ మండపల్లి రాజుతో పాటు జైప్రకాష్ అసోసియేట్స్ భూగర్భ శాస్త్రవేత్త రితురాజ్ దేశ్ముఖ్‌లు చేసిన మరో సర్వే రిపోర్ట్ కూడా ప్రభుత్వం దగ్గర ఉందని పేర్కొన్నారు. ఆ నివేదిక ప్రకారం టన్నెల్ ఉపరితలాన్ని సరిగా అంచనా వేయకుండానే నిర్మాణాన్ని మొదలుపెట్టారని చెప్పారు.

## హకీంపేట, లగచర్లలో భూసేకరణకు బ్రేక్

**వికారాబాద్ జిల్లాలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.**

**నిలిపివేయాలంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులుతదుపరి విచారణ ఏప్రిల్ 7కు వాయిదా**



హైదరాబాద్: వికారాబాద్ జిల్లాలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో 351.10 ఎకరాలు, లగచర్లలో 110.32 ఎకరాల భూసేకరణకు గతేడాది నవంబరులో జారీచేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ల అమలును నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేసింది. పూర్తివివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, లగచర్ల డివిజన్ ఆర్డీవో, దుద్యాల తహసీల్దార్, టీఎస్ఐఐసీలకు నోటీసులు జారీచేస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు భూసేకరణ ప్రక్రియలో ముందుకెళ్లరాదని స్పష్టం చేసింది. భూసేకరణ నోటిఫికేషన్లను సవాలు చేస్తూ కుమ్మరి శివకుమార్, పి.గోపాల్‌నాయక్, మరో 14 మంది హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. దీనిపై జస్టిస్ జె.శ్రీనివాసరావు గురువారం విచారణ చేపట్టి ఈ ఆదేశాలు జారీచేశారు. అంతకుముందు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు బి.ఎస్.ప్రసాద్, వి.రఘునాథ్‌లు వాదనలు వినిపించారు. "భూసేకరణ ఎందుకు చేపడుతున్నారు? ఎంత భూమి అవసరం? అనే వివరాలేవీ నోటిఫికేషన్‌లో లేవు. సామాజిక ప్రభావ అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ, మార్కెట్ విలువ తదితరాలను నిర్ధారించకుండానే ప్రక్రియ చేపట్టారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా చేపట్టిన ఈ ప్రక్రియను నిలిపివేయాలి" అని కోరారు.

## ముఖ్యమంత్రికి ఓటర్లు కర్రు కాల్చి వాతపెట్టారు



హైదరాబాద్, బేగంపేట-న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎంకు ఓటర్లు కర్రు కాల్చి వాతపెట్టారని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీలుగా గెలుపొందిన మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డిలతోపాటు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విజయోత్సవ సంబరాల్లో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనను పార్టీ నేతలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగానూ, బేగంపేటలోని ఓ హోటల్‌లోనూ మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చేసిన విమర్శలపై స్పందిస్తూ.. సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ చెప్పుకోవాల్సిన అవసరం తనకు లేదని చెప్పారు. "నా గురించి రేవంత్‌రెడ్డి ఇష్టారాజ్యంగా మాట్లాడారు. దానికి ప్రజలే సరైన జవాబు ఇచ్చారు. వారి తీర్పు కాంగ్రెస్ పార్టీకి, పాలనకు చెంపపెట్టు లాంటిది. దేశ చరిత్రలో ఇంతవరకు శాసనమండలి ఎన్నికల్లో ముఖ్యమంత్రులు ఎవరూ ప్రచారం చేయలేదు. ఇందుకు భిన్నంగా రేవంత్‌రెడ్డి మూడు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు ముమ్మరంగా ప్రచారంలో పాల్గొన్నారు. అధికార పార్టీ రూ.కోట్లు ఖర్చు పెట్టినా విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు భాజపాకు మద్దతు పలికారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎన్నికల్లో స్పష్టమైంది. వారి ఆకాంక్షల మేరకు భాజపా పనిచేస్తుంది. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులు, రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తాం. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా భాజపా విజయం సాధిస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలైనా హామీలు నెరవేర్చలేదు. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, నిరుద్యోగులకు భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, అమ్మాయిలకు స్కూటీలిస్తామన్న హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి. సేవ్ తెలంగాణ.. సపోర్ట్ బీజేపీ నినాదంతో పోరాటాలు చేస్తాం రాష్ట్రంలో ప్రధాని మోదీ నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కారు వస్తేనే ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయి. అందుకే 'సేవ్ తెలంగాణ.. సపోర్ట్ బీజేపీ' నినాదంతో ముందుకెళ్తాం.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను ఆశీర్వదించి, అఖండ విజయాన్ని కట్టబెట్టిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులు, మేధావులకు భాజపా తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బలమైన శక్తిగా ప్రజల సమస్యలపై పోరాడతాం.

# అక్రమంగా షేర్లను బదిలీ చేసుకున్నారు

**బదిలీ షేర్లపై స్టే విధించండి**

**కంపెనీ లా ట్రిబ్యునల్‌లో జగన్ పిటిషన్**

**విచారణ ఎప్రిల్ 3కు వాయిదా**



2లో..

# ఒకే కారణంతో 5 రోజుల్లో 50 శాతం పెరిగిన షేరు..



కొత్త సంవత్సరంలో దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఇవాళ కూడా ప్రస్తుతం నష్టాల్లో ఉన్నాయి. ఇక అనిశ్చితి ఉన్నప్పటికీ కొన్ని పెన్నీ స్టాక్స్ మాత్రం అదరగొడుతున్నాయి. ఊహించని రీతిలో పెరుగుతున్నాయి. ఇప్పుడు అలాంటి ఒక స్టాక్ వరుసగా అప్పర్‌సర్క్యూట్ కొడుతుండటం విశేషం. దిగ్గజ టెక్స్‌టైల్ మానుఫ్యాక్చరర్ అలోక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేరు వరుసగా పుంజుకుంటోంది. ఇన్వెస్టర్లకు అదిరిపోయే రిటర్న్స్ అందిస్తుంది. శుక్రవారం రోజు సెషన్‌లో కూడా ప్రస్తుతం 16 శాతం లాభంతో ట్రేడవుతో ఒది. ఇంట్రాడేలో 20 శాతం పుంజుకొని రూ. 32.55 వద్ద జీవన కాల గరిష్టాన్ని కూడా నమోదు చేసింది. తర్వాత ప్రాఫిట్ బుకింగ్ నేపథ్యంలో కాస్త వెనక్కి తగ్గింది. ఈ కంపెనీ షేరు ఒకే ఒక్క కారణంతో దూసుకెళ్తోంది. దీంతో ఇన్వెస్టర్లు పండగ చేసుకుంటున్నారు. ఈ ఏడాది జనవరిలో 5 సెషన్లు ట్రేడింగ్ జరగ్గా.. ఏకంగా 50 శాతం వరకు పెరిగింది. ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఈ కంపెనీలో ప్రిఫరెన్షియల్ షేర్ల సబ్‌స్క్రిప్షన్ పేరిట ఏకంగా రూ. 3300 కోట్ల పెట్టుబడులు పెట్టింది. దీంతో ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం నెలకొంది. ఈ కారణంతో స్టాక్ ముందుకు దూసుకెళ్తూనే ఉంది. కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఈ స్టాక్ రిలయన్స్ పెట్టుబడి ప్రకటన వచ్చిన జనవరి 2న 20 శాతం అప్పర్‌సర్క్యూట్ కొట్టింది. జనవరి 3న 7 శాతం పెరిగింది. జనవరి 4న రెండు శాతం తగ్గింది. మళ్లీ ఇవాళ దాదాపు 20 శాతం పెరిగి తర్వాత తగ్గింది.

ట్రెండింగ్‌లో ఇదే..

రిలయన్స్ కంపెనీ పెట్టుబ డుల నేపథ్యంలో ఈ స్టాక్ ఈ నెలలో 5 రోజుల వ్యవధిలోనే 50 శాతం వరకు పెరిగింది. 3 రోజులు లాభాలు నమోదు చేసింది. 2023 డిసెంబర్ నెలలో 8.6 శాతం పెరిగింది. నవంబర్ నెలలో 13 శాతం పుంజుకుంది. గత ఏడాది కాలంలో చూస్తే ఈ షేరు 74 శాతం పెరగ్గా.. 52 వారాల కనిష్ట ధర రూ. 10.07 నుంచి 212 శాతం పెరిగింది. 2023, ఫిబ్రవరి 22న కనిష్ట విలువను తాకింది. అలోక్ ఇండస్ట్రీస్ కంపెనీ విషయానికి వస్తే.. ముంబయి ప్రధాన కేంద్రం గా టెక్స్‌టైల్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. కాటన్, పాలిస్టర్ సెగ్మెంట్లో బలమైన పోటీదా రుగా ఉంది. స్పిన్నింగ్ నుంచి వేవింగ్ వరకు, ప్రాసెసింగ్, ఫినిష్డ్ ఫాబ్రిక్స్, బెడ్‌షీట్స్, టవల్స్, గార్మెంట్స్ తయారు చేస్తుంది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 15.22 వేల కోట్లుగా ఉంది.

# లక్షను రూ. 5 లక్షలు చేసింది!

స్టాక్ మార్కెట్లలో ఐపీఓలు అద్భుతమైన రిటర్న్స్ ఇస్తాయని చెప్పొచ్చు. మినిమం గ్యారెంటీ రిటర్న్స్ ఇందులో వస్తాయి. గతేడాది ఆఖర్లో డిసెంబర్ సమయంలో చాలా ఐపీఓలు 100 శాతానిక పైగా లాభాలు అందించాయి. ఇప్పుడు కొత్త సంవత్సరంలో ఒక ఐపీఓ లిస్టింగ్‌రోజే 400 శాతానికిపైగా రిటర్న్స్ ఇవ్వడం విశేషం. దీని గురించి తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్లలో మీరు పెట్టుబడులు పెడుతున్నారా? సరైన స్టాక్స్ ఎంచుకొని ఒక క్రమపద్ధతిలో పెట్టుబడులు పెడితే దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఆశించ వచ్చు. అదే సమయంలో చాలా మంది ఐపీఓలను (ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్) నమ్ముకొని పెట్టుబడులు పెడుతుంటారు. వీటిల్లో నిర్దిష్ట మొత్తం పెట్టుబడి పెడితే.. లాట్స్ వస్తాయి. షేరు ధర ముందే నిర్ణయించిన ప్రకారం ఉంటుంది. సబ్‌స్క్రిప్షన్‌ను బట్టి షేరు ధర లిస్టింగ్ రోజే భారీ లాభంతో లిస్టవుతుంటు ఒది. 2023 చివర్లో చాలా వరకు ఐపీఓలు ఇన్వెస్టర్లకు డబుల్ రిటర్న్స్ ఇచ్చాయి. వీటిల్లో ఐఆర్ఈడీఏ, టాటా టెక్నాలజీస్ వంటి షేర్లను ఉదాహరణలుగా చెప్పొచ్చు.



ఇప్పుడు అలాంటి ఒక ఐపీఓ మార్కెట్లలో లిస్ట్ కాగా.. ఊహించని రీతిలో లాభాల్ని అందించింది.

అదే కే సీ ఎనర్జీ ఐపీఓ కొత్త ఏడాదిలో పెట్టుబడిదారుల తలరాతనే మార్చేసింది. లిస్టింగ్‌తోనే పెట్టుబడిదారుల సొమ్ము ఏకంగా నాలుగింతలు కావడం విశేషం. ఈ ఐపీఓ కోసం కంపెనీ ఇష్యూ చేసిన షేరు ధర రూ. 54. ఇక ఇవాళ మార్కెట్లో లిస్టయిన ధర రూ. 252. ఏకంగా 367 శాతం పెరిగి లిస్టయింది. ఆ తర్వాత కూడా ఆగలేదు. 400 శాతానికిపైగా పెరిగి రూ. 264.60 వద్ద గరిష్టాన్ని తాకింది. దీంతో ఈ ఐపీఓ వచ్చిన ఇన్వెస్టర్లు లిస్టింగ్‌తోనే ఒక్కో షేరుపై రూ. 198 లాభం పొందగా.. గరిష్ట విలువ వద్ద చూస్తే రూ. 210 చొప్పున లాభం వచ్చింది. ప్రస్తుతం ఈ షేరు ధర రూ. 239.40 వద్ద ఉంది. కే సీ ఎనర్జీ అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఐపీఓ డిసెంబర్ 28 (గురువారం) రోజు ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ కోసం వచ్చింది. ఇది %చీూజు ూవీజు% ఎక్స్ఛేంజీలో లిస్టయింది. జనవరి 2 (మంగళవారం) రోజున సబ్‌స్క్రిప్షన్ ముగిసింది. ధరల శ్రేణిని రూ. 51–54 వద్ద పేర్కొంది. ఈ ఐపీఓ పరిమాణం మొత్తం 2000 షేర్లు. దీంతో ఇన్వెస్టర్ పెట్టుబడి రూ. 1,08,000 గా ఉంది. లిస్టింగ్ రోజు లాభాల్ని చూస్తే దాదాపు రూ. 4 లక్షలపైనే ఉండటం విశేషం. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ విషయానికి వస్తే చివరిదైన నాలుగో రోజు ఏకంగా 1052.45 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి స్టెల్లార్ రెస్పాన్స్ వచ్చింది. ఈ పోర్షన్ 1311.10 రెట్లు కోటా పూర్తయింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ నుంచి 1668 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ బయ్యర్స్ నుంచి 127 రెట్లు సబ్‌స్క్రిప్షన్ జరిగింది. మొత్తం 19,60,000 షేర్లు అందుబాటులో ఉంచగా.. 2,06,28,08,000 షేర్లకు బిడ్స్ వచ్చాయి.

# ఉద్యోగులకు శుభవార్త.. త్వరలోనే డీఏ పెంపు..



కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు అదిరే శుభవార్త. 7వ వేతన సంఘం సిఫార్సుల మేరకు డియర్ నెస్ అలవెన్స్ (డీఏ) పెంచేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. జనవరి 1 నుంచి మొదలయ్యే ఆరు నెలల కాలానికి డీఏ పెంచనుంది. దీనిపై అధికారిక ప్రకటన వచ్చేది అప్పుడేనని పలు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. మరి ఈసారి ఎంత పెరగనుందనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు అతి త్వరలో శుభవార్త అందనుంది. ఈ కొత్త ఏడాదికి తొలి ఆరు నెలలు అంటే జనవరి నుంచి ఆరు నెలలకు సంబంధించిన డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ), డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) పెంచేందుకు కసరత్తు మొదలెట్టింది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర సర్కార్. దీంతో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు భారీగా పెరగనున్నాయి. మీడియా నివేదికల ప్రకారం.. వచ్చే ఆరు నెలల కాలానికి గానూ 4 శాతం మేర డీఏ పెంపు ఉంటుందని తెలుస్తోంది. అయితే, డీఏ పెంపునకు సంబంధించిన అధికారిక ప్రకటన 2024, మార్చి నెలలో ఉండనుందని సమాచారం. మార్చిలో డీఏ పెంపు 4 శాతం మేర ప్రకటించినట్లయితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్ 50 శాతానికి చేరుకుంటుంది. అంతకు ముందు 2023, అక్టోబర్ నెలలో డీఏ 4 శాతం మే పెంచుతూ కేంద్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. జులై 1, 2023 నుంచి అమలులోకి డీఏ 46 శాతానికి చేరుకుంది. ఇప్పుడు మరో 4 శాతం పెంచినట్లయితే 50 శాతం మార్క్ క్రాస్ కానుంది. దేశంలో ద్రవ్యోల్బణం రేటును బట్టి డీఏ, డీఆర్ పెంపును నిర్ణయిస్తుంది కేంద్రం. ఏడాదిలో రెండు సార్లు పర్సంటేజి ఆధారంగా ఈ పెంపు అనేది ఉంటుంది. సాధారణంగా ప్రతి ఏటా మార్చి, సెప్టెంబర్ నెలల్లో ఈ ప్రకటనలు ఉంటాయి. కరువు భత్యంపై సమీక్ష అనేది జనవరి 1, జులై 1 నుంచి మొదలవుతుంది. డియర్‌నెస్ అలెన్స్ కి సైతం ఇదే నియమం వర్తిస్తుంది. డీఏ లెక్కించే ఫార్ములను 2006లో సవరించింది కేంద్రం. గత ఏడాది జూన్ తో ముగిసే సమయానికి ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ప్రకారం 12 నెలల సగటు ఆధారంగా డీఏ పెంపును నిర్ణయిస్తారు. ప్రస్తుతం ఏఐసీపీఐ అనేది 139.1 శాతానికి చేరుకుంది. ఇది ధరల పెరుగుదలను సూచిస్తోంది. అంటే ఈసారి డీఏ పెంపు గణనీయం గానే ఉండనుందనే వాదనలు వినిపిస్తున్నాయి. డియర్‌నెస్ అలవెన్స్ అంటే దేశంలో ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఉద్యోగుల కు జీతంతో పాటు అందించే కరువు భత్యం. ద్రవ్యోల్బణం పెరిగిన సందర్భంలో కరెన్సీ విలువ తగ్గి ఉద్యోగుల కొనుగోలు శక్తిని దెబ్బ తీస్తుంది. వారి వాస్తవ ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. దానిని భర్తీ చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కరువు భత్యం అందిస్తుంది. ఉద్యోగులకు డీఏ పెంచినట్లుగానే పెన్షనర్లకు డీఆర్ పెంపు ఉంటుంది. డీఏ పెంపుతో కేంద్రంలోని సుమారు 48 లక్షల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. అలాగే 67 లక్షల మంది పెన్షనర్లు ప్రయోజనం పొందుతారు.

# ఆ పెన్షనర్లకు మరో ఛాన్స్..



కేంద్ర ప్రభుత్వం ఆ రంగానికి చెందిన పెన్షనర్లకు మరో అవకాశం కల్పించింది. నవంబర్‌లో తమ జీవన ప్రమాణ పత్రం (లైఫ్ సర్టిఫికెట్) సమర్పించేందుకు విధించిన గడువు ముగిసిన క్రమంలో మరోసారి పొడిగించింది. ఈనెలాఖరు వరకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చని తెలిపింది. ఈ సందర్భంగా గడువు ఎప్పటి వరకు ఉంది, ఎలా సబ్మిట్ చేయాలి అనేది తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లు తమకు ప్రతి నెలా సజావుగా పెన్షన్ కొనసాగాలంటే నిర్దేశిత సమయంలోపు జీవన ప్రమాణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. అందుకు కొంత సమయం ఇస్తుంటారు. తాజాగా రక్షణ రంగానికి సంబంధించిన పెన్షనర్లకు కేంద్రం శుభవార్త అందించి ఒది. 2023, నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పిం చాల్సి ఉన్న డిఫెన్స్ పెన్షనర్లకు మరో అవకాశం కల్పిస్తూ ఆ గడువును జనవరి 31, 2024 వరకు పొడిగించింది. అంటే ఈ నెలఖారు వరకు ఇంకా ఎవరైనా ఉంటే సమర్పించవచ్చు. ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ పెన్షన్స్ వెబ్‌సైట్ ప్రకారం.. పెన్షనర్లు నవంబర్ , 2023లో వార్షిక ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉండగా ఆ గడువును జనవరి 2024 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. జనవరి 2024 తర్వాత ఎలాంటి ఆటంకం లేకుండా పెన్షన్ కొనసాగాలంటే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని కోరింది రక్షణ శాఖ. డిఫెన్స్ రంగానికి చెందిన పెన్షనర్లు తప్పనిసరిగా తమ వార్షిక గుర్తింపు ను ఆధార్ ద్వారా లేదా గుర్తింపు పొందిన అధికార సంస్థలు జారీ చేసిన లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాల్సి ఉంటుంది. ఇలా చేస్తేనే వారి బ్యాంకు ఖాతాలో పెన్షన్ అనేది ప్రతి నెలా జమవుతుంది. డిఫెన్స్ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు ఇప్పుడు జనవరి 31, 2024 వరకు గడువు ఉంటుంది. జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఎలా సమర్పించాలి..ముందుగా జీవన్ ప్రమాణ సాఫ్ట్‌వేర్ డౌన్ లోడ్ చేసుకుని ఓపెన్ చేయాలి.

ఆ తర్వాత పెన్షనర్ ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ ఎంటర్ చేయాలి. ఓటీపీ జనరేట్ బటన్ పై క్లిక్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసి ఓకే బటన్ పై క్లిక్ చేయాలి.న్యూ విండో ఓపెన్ అయిన తర్వాత పెన్షనర్ వివరాలు సమర్పించాలి. రిజిస్టర్డ్ పీపీఓ నంబర్ ఎంపిక చేసుకోవాలి.

# లైంగిక కోరికలు అణుచుకోవాలన్న హైకోర్టు..



టీనేజీలో ఉన్న బాలికలు లైంగిక కోరికలు అణుచుకోవాలని కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. తీర్పులోని వ్యాఖ్యలు అభ్యంతరక రంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. ఇలాంటి తీర్పులు రాయడం తీవ్రమైన తప్పిదంగా సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. అయితే గతంలో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుమోటోగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. బాలికను కిడ్నాప్ చేసి.. ఓ యువకుడు లైంగిక దాడి చేసిన ఘటనకు సంబంధించి కోల్‌కతా హైకోర్టు గతంలో ఇచ్చిన సంచలనమైన తీర్పుపై తాజాగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు.. తీర్పును కొట్టివేసింది. ఈ తీర్పు రాసి వెలువరించిన జడ్జిలు.. అతి ముఖ్యమైన న్యాయ సూత్రాలను పరిగణలోకి తీసుకోలేదని తీవ్ర స్థాయిలో విమర్శలు చేసింది. ఉన్నతమైన హోదాల్లో ఉన్న న్యాయమూర్తులు ఇలాంటి సున్నితమైన అంశాలకు సంబంధించిన కేసు తీర్పుల్లో వారి సొంత అభిప్రాయాలను చొప్పించడం సరైంది కాదని తెలిపింది. టీనేజీ దశలో ఉన్న అమ్మాయిలు తమ లైంగిక వాంఛలను అణచుకోవాలంటూ కొన్ని నెలల క్రితం కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన సంచలన తీర్పుపై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. అయితే ఈ కేసులో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పులోని ప్రతి వ్యాక్యం అభ్యంతరకరంగా ఉన్నాయని పేర్కొంది. ఇలాంటి తీర్పులు రాయడం తీవ్రమైన తప్పిదంగా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కీలకమైన న్యాయ సూత్రాలను పరిగణనలోకి తీసుకోకుండానే న్యాయమూర్తులు ఈ కేసు తీర్పు రాశారని విమర్శించింది. న్యాయం అందించాల్సిన హోదాలో ఉన్న న్యాయమూర్తులు తీర్పులకు సొంత అభిప్రాయాలను జోడించడం సబబు కాదని సూచించింది. పశ్చిమ బెంగాల్‌లో 14 ఏళ్ల బాలికను ఓ యువకుడు కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన ఘటనపై కేసు నమోదైంది. ఈ కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఈ ట్రయల్ కోర్టు తీర్పును నిందితుడు కోల్‌కతా హైకోర్టులో అప్పీల్ చేశాడు. దీనిపై విచారణ జరిపిన కోల్‌కతా హైకోర్టు 2023 అక్టోబర్‌లో సంచలన తీర్పును చదివి వినిపించింది. టీనేజీ దశలో ఉన్న బాలికలు తమ లైంగిక వాంఛలను అదుపులో పెట్టుకోవాలని.. జస్టిస్ చిత్తరంజన్ దాస్, జస్టిస్ పార్థసారథి సేన్‌ల నేతృత్వంలోని హైకోర్టు డివిజన్ బెంచ్ విస్మయపరిచే తీర్పు చెప్పింది. ఆ 2 నిమిషాల సుఖం కోసం బాలికలు పరాజితులుగా మిగిలిపోకూడదని ఉచిత సలహా కూడా ఇచ్చింది. అంతటితో ఆగకుండా ట్రయల్ కోర్టు నిందితుడికి విధించిన 20 ఏళ్ల జైలు శిక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. అయితే కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పు తమ దృష్టికి రావడంతో గతేడాది డిసెంబర్ 8 వ తేదీన సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేసే ఉద్దేశం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా.. లేదా..? తెలియజేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీంతో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును పశ్చిమ బెంగాల్ సర్కారు సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఆ పిటిషన్‌పై విచారణను స్వీకరించిన జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం కోల్‌కతా హైకోర్టు తీర్పును పూర్తిగా తప్పుపట్టింది. ఆ తీర్పుపై తమ అభ్యంతరాన్ని వెల్లడిస్తూనే తదుపరి విచారణ జనవరి 12 వ తేదీకి వాయిదా వేసింది.

# ఈడీ అధికారులను చుట్టుముట్టి దాడి చేసిన వందల మంది స్థానికులు

పశ్చిమ్ బెంగాల్‌లో కేంద్ర దర్యాప్తు అధికారులకు భయ్యానక అనుభవం ఎదురయ్యింది. ఓ కేసులో అధికార టీఎంసీ నేతను విచారణకు తమ కార్యాలయానికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో ఆయన అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులపై దాడికి ప్రయత్నించారు. ఒక్కసారిగా వందల మంది ఎదురొచ్చి.. కార్లను ధ్వంసం చేశారు. దీంతో బతుకుజీవుడా అంటూ అక్కడ నుంచి పారిపోయి ప్రాణాలను కాపాడుకున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై బీజేపీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులపై స్థానికులు దాడికి పాల్పడిన ఘటన పశ్చిమ్ బెంగాల్‌లో చోటుచేసుకుంది. బెంగాల్‌లో జరిగిన రేషన్ కుంభకోణంపై విచారణ సందర్భంగా ఈడీ అధికారులకు ఈ అనుభవం ఎదురయ్యింది. ఉత్తర 24 పరగణాల జిల్లాకు చెందిన టీఎంసీ నేత షాజహాన్ షేక్‌ను విచారణ తీసుకెళ్తుండగా.. తమ నేతను తీసుకెళ్తున్నారన్న కోపంతో గ్రామస్థులు అడ్డుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. రేషన్ కుంభకోణంపై సర్బేరియా గ్రామం సహా పశ్చిమ్ బెంగాల్ వ్యాప్తంగా 18 చోట్ల ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు.

ఈ క్రమంలో టీఎంసీ నాయకుడు షాజహాన్ షేక్‌ను విచారణ నిమిత్తం ఈడీ అధికారులు సర్బేరియా గ్రామానికి చేరుకుని, అనంతరం ఆయనను ఈడీ కార్యాలయానికి తమ వాహనం తీసుకెళ్లారు. దీంతో తమ నేతను ఎలా తీసుకెళ్తారంటూ 200 మందికిపైగా స్థానికులు ఈడీ అధికారుల కార్లను చుట్టిముట్టారు. వారిలో కొందరు కర్రలు, రాళ్లతో దాడిచేసి కార్లను ధ్వంసం చేశారు. ఆ సమయంలో ఈడీ అధికారులకు భద్రతగా సీఆర్పీఎఫ్ జవాన్లు కూడా ఉన్నారు. అయినాసరే వెనక్కి తగ్గకుండా వాహనాల డోర్లను తెరిచి, అధికారులను లాగడానికి ప్రయత్నించారు. తుపాకులు, ఇతర ఆయుధాలతో దాడికి ప్రయత్నించారు. దర్యాప్తు బృందం వాహనాలు ధ్వంసం చేయగా.. ఒక అధికారి తలకు గాయమైంది.

అధికారులు, జవాన్లు చెల్లాచెదురైన బైక్‌లు, ఆటోల సాయంతో సంఘటనా స్థలం నుంచి పారిపోయి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. కాగా, ఈ ఘటనపై ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా మండిపడింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా ఉన్నాయనడానికి ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి విమర్శించారు. శాంతి భద్రతలను పరిరక్షించాలని, ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నియన డిమాండ్ చేశారు. జాతీయ దర్యాప్తు బృందంతో విచారణ జరిపించాలని అన్నారు. లబ్ధిదారుల కోసం ఉద్దేశించిన ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్‌లో దాదాపు 30 శాతం బహిరంగ మార్కెట్‌కు



అక్రమంగా మళ్లించారని ఈడీ గతంలో ఆరోపిం చింది. ఈ కుంభకోణానికి సంబంధించి బెంగాల్‌లో నెలల తరబడి ఈడీ దాడులు కొనసాగు తున్నాయి.రాష్ట్రంలో రైతుల పేరుతో నకిలీ ఖాతాలు సృష్టించి పలువురు రైస్ మిల్లర్లు, కోఆపరేటివ్ సొసైటీలు మద్దతు ధరను స్వాహా చేస్తున్నారనేది ఈడీ ప్రధాన ఆరోపణ. ఇదే కేసులో గతేడాది అక్టోబర్ 14న రైస్ మిల్లు యజమాని రహ్మాన్‌ను దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. తాజాగా, ఈ కుంభకోణంతో ప్రమేయం ఉన్నట్టు అనుమానిస్తున్న టీఎంసీ నేతను విచారించడానికి ఈడీ ఆయన గ్రామానికి వెళ్లగా ఈ ఘటన చోటు చేసుకుంది.

# ఆర్థిక వృద్ధి, విదేశీ వ్యవహారాలు భేష్ అని కితాబు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చైనా మీడియా ప్రశంసల జల్లు కురిపించింది. 10 ఏళ్ల నరేంద్ర మోదీ పాలనలో భారత్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని పేర్కొంది. ఆర్థికంగా, సామాజికంగా, విదేశాంగ విధానాల్లో భారత్ గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని చైనీస్ స్టేట్ మీడియా కొనియాడింది. భారత్ అన్నా, భారత ప్రధాని అన్నా ఎప్పుడూ అక్కసు వెళ్లగక్కే చైనా తాజాగా ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసలతో ముంచెత్తింది. నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన హయాంలో భారత్ గణనీయమైన ప్రగతిని సాధించిందని పేర్కొంది. షాంఘై ప్రావిన్స్‌లోని ఫుడాన్ యూనివర్శిటీలో ఉన్న సౌత్ ఏషియన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ జాంగ్ జియాడాంగ్ రాసిన ఓ స్టోరీని చైనీస్ ప్రభుత్వ మీడియా సంస్థ గ్లోబల్ టైమ్స్ తాజాగా ప్రచురించింది. ముఖ్యంగా గడిచిన 4 ఏళ్లలో భారత్ సాధించిన అద్భుత విజయాలను అందులో ప్రస్తావించింది. ఆర్థిక, సామాజిక పాలన, విదేశాంగ విధానాల్లో భారత్ గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని.. అది ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఉన్నందునే సాధ్యమైందని చైనీస్ స్టేట్ మీడియా ఏజెన్సీ గ్లోబల్ టైమ్స్ ప్రశంసించింది. అభివృద్ధి చెందడంలో భారత్ వ్యూహాత్మకంగా, నమ్మకంగా, క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని అందులో వ్యాఖ్యానించింది. భారత బలమైన ఆర్థిక వృద్ధి, అర్బన్ గవర్నెన్స్ మరింత ఉన్నతంగా తీర్చిదిద్దినట్లు కొనియాడింది. అంతర్జాతీయ సంబంధాలు మరీ ముఖ్యంగా చైనాతో భారత్ తన వైఖరి మార్పును ప్రస్తావించింది. వాణిజ్యం పరంగా చైనా, భారత్ మధ్య ఉన్న అసమానతలను తగ్గించేందుకు భారత్ ఎన్నో చర్యలు తీసుకోవడంపై దృష్టి సారించిందని పేర్కొంది. ఇక ప్రస్తుతం భారత్ తన ఎగుమతుల సామర్థ్యాలను పెంచుకునేందుకు ఎక్కువ దృష్టి పెడుతోందని వెల్లడించింది. అత్యంత వేగవంతమైన ఆర్థిక, సామాజిక అభివృద్ధితో భారత్ వ్యూహాత్మకంగా.. నమ్మకంగా రూపొందించి అభివృద్ధి చేయడంలో భారత్ మరింత క్రియాశీలకంగా మారిందని కథనం పేర్కొంది. మరోవైపు.. రాజకీయ, సాంస్కృతిక



రంగాల్లో.. పాశ్చాత్య దేశాలతో తన ప్రజాస్వామ్య ఏకాభిప్రాయాన్ని నొక్కి చెప్పడానికి ప్రజాస్వామ్య రాజకీయాల్లో భారతీయ లక్షణాన్ని హైలైట్ చేసే స్థాయికి చేరుకుందని ప్రశంసించింది. ఇక ప్రస్తుతం ప్రజాస్వామ్య రాజకీయాల భారతీయ మూలాలపై మరింత ఎక్కువ ప్రాధాన్యత ఉందని చెప్పింది. చారిత్రక వలస రాజ్యాల నీడ నుంచి తప్పించుకోవడాని కి.. రాజకీయంగా, సాంస్కృతికంగా ప్రపంచంలోనే విశ్వ గురుగా వ్యవహరించాలనే ఆశయాన్ని భారత్ ప్రతిబింబిస్తోందని జాంగ్ జియాడాంగ్ కథనం రాశారు.

అంతర్జాతీయంగా తీవ్ర ప్రభావం చూపిన రష్యా–ఉక్రెయిన్ వివాదంలో తటస్థ వైఖరిని అవలంభిస్తూనే అమెరికా, జపాన్, రష్యా వంటి అగ్ర దేశాలతో సంబంధాలను పెంపొందించడానికి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత విదేశాంగ విధాన వ్యూహంపై ప్రశంసలు గుప్పించింది. విదేశాంగ విధానంలో భారత్ వ్యూహాత్మక ఆలోచన మార్పుకు గురైందని.. గొప్ప శక్తి వ్యూహం వైపు కదులుతుందని చైనా మీడియా కొనియాడింది. ప్రధాని నరేంద్ర మోదీ అధికారం చేపట్టినప్పటి నుంచి అమెరికా, జపాన్, రష్యాలతో సంబంధాలను మరింతగా ప్రోత్సహిస్తున్నారని.. భారత్ ఎల్లప్పుడూ తనను తాను ప్రపంచ శక్తిగా పరిగణిస్తోందని చెప్పింది.

# ఓటేరు చెరువు ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్

ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా



తిరుపతి రూరల్ పరిధిలో ఉండే ఓటేరు చెరువు ఆక్రమణ గురవుతుందని దాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం ఆధ్వర్యంలో ఓటేరి చెరువును పరిశీలన చేయడం జరిగింది.

ఈ సందర్భంగా అక్కడ వున్న స్థానికులతో మాట్లాడి విషయాలు తెలుసుకొని, చెరువులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూతిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే న్ంబం370లో 6.76 ఎకరాలు, 376లో 12.40 ఎకరాలు, 377లో 17.18 ఎక్రరలు

మొత్తంగా 36.34 ఎక్రరల భూమి ఉంది. రెవెన్యూ రికార్డులు ల ప్రకారం అదంతా చెరువు భూమి చెరువు. తరతరాలుగా వందలాది ఎకరాల భూములకు సాగునీరు అందించినా ఓటేరు

చెరువు ప్రస్తుతం పరుల చేతికి చేరి ప్లాటుగా మారుస్తున్నారు. సుమారు రూ.1080 కోటలా

విలువైన 36 ఎకరాలచెరువు భూమిని భూ ఆక్రమణ దారులకు అడ్డగోలుగా దోచి

పెటటడానికి తాసిల్దార్ స్థాయి నుంచి ఉన్న స్థాయి అధికారుల వరకు ఏకం అవ్వడం జరుగుతున్నది.

బ్రిటీష్ కాలం నుంచి నేటి వరకు రెవెన్యూ

రికార్డులు లోని అది చెరువు అని చెబుతున్నారు. అక్రమార్కులతో చేతులు కలిపి కొంతమంది అధికారులు మాత్రమే చెరువు కాదని పట్టాలిచ్చేసి యదేచ్చగా ప్లాట్లు వేసి అమ్మడం జరుగుతున్నది. గతంలో సిపిఎం వెలుగులోకి తీసుకొచ్చి ఈ భూకబ్జా దారులు నుంచి ఆ చెరువును కాపాడటానికి ప్రయత్నం చేసింది. మళ్ళీ గత కొంతకాలంగా ఆ చెరువును ఎర్రమట్టితో పూడ్చడం జరుగుతున్నది. ఇప్పటికే కొంతమంది అధికారులు సస్పెన్షన్ గురైన ఏమాత్రం లెక్క చేయకుండా ఆ భూమిని చదును చేయిస్తూ ఉన్నారు.

కాబట్టి తక్షణమే ఆ చెరువును కాపాడాలని ఆక్రమించుకున్న వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ఓటేరి చెరువు పరిశీలనలో సిపిఎం నాయకులు జి బాలసుబ్రమణ్యం టి సుబ్రమణ్యం ఎస్ జయచంద్ర

కె వేణుగోపాల్ పి హేమలత

కే సుమన్ ఎం నరేంద్ర పి బుజ్జి మునిరాజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు. .....

# అంతర్జాతీయ సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించిన తితిదే ఛైర్మన్

ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ వృక్ష శాస్త్ర విభాగ ఆచార్యులు జె.కామాక్షమ్మ నిర్వహించే "సాంప్రదాయ ఔషధము: ఆధునిక, సహజ ఆరోగ్య రక్షణ ఏకీకృత విధానం" అనే అంశంపై ఏప్రిల్ 9 నుంచి 11 వరకు మూడు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సు కరపత్రాన్ని తిరుమలలో తితిదే ఛైర్మన్ అధికారిక భవనంలో చైర్మన్ బి ఆర్ నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంప్రదాయ ఔషధం ఆధునిక చికిత్స విధానంలో అనుసంధానం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగాధిపతి ఆచార్య నాగలక్ష్మి దేవమ్మ, డా.చింత చంద్ర పాల్గొన్నారు.

# ఎస్వీయూ సైన్స్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా ఆచార్య పద్మావతి బాధ్యతలు స్వీకరణ

ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా



శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్టర్ భూపతి నాయుడు లు వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా వర్సిటీ రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు వి పద్మావతి ని నియమించారు. ఆమె గురువారం గత ప్రిన్సిపాల్ ఆచార్య కేటి రామకృష్ణారెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను ఆచార్యులు నాగజ్యోతి, రుద్రమదేవి, సుజాత, డా పాకనాటి హరికృష్ణ, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆమె గురించి క్లుప్తంగా: ఆమెకు 31 సంవత్సరాల బోధన, పరిశోధన అనుభవం కలిగి ఉంది. ఆమె పరిశోధనలో ముఖ్యంగా మెటెరీసైక్లిక్ కెమిస్ట్రీ, ఫార్మకాలజీ యొక్క బహుళ క్రియాత్మక హెటెరో - అరోమాటిక్ట్ సుదీర్ఘ అనుభవం ఉంది. ఆమె మార్గదర్శకత్వంలో 35 పి.ఎచ్ డి లు, 13 ఎమ్. ఫిల్ దిగ్రీలు అందించారు. దేశంలో వివిధ సంస్థలలో ఫెలోషిప్ల అందుకున్నారు.ఇప్పటివరకు 11 జాతీయ అంతర్జాతీయ సంస్థలలో ప్రాజెక్టులను నిర్వహించారు.

# ఓటేరు చెరువును కబ్జా చేస్తున్న భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



## కలెక్టర్ హామీతో దీక్షలు విరమణ

## సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి

ఉదయం న్యూస్ ప్రతినిధి తిరుపతి జిల్లా

తిరుపతి రూరల్ ఓటేరు గ్రామపంచాయతీ పరిధిలోని ఓటేరు చెరువును కబ్జా చేస్తున్న భూ కబ్జాదారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు గురువారం స్థానిక తిరుపతి ఆర్డిఓ కార్యాలయం ఎదుట ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరుతూ తిరుపతి నగర సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు ఈ దీక్షలను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ తిరుపతి అర్బన్ అండ్ రూరల్ ప్రాంతాల్లో కోట్లాది రూపాయలు విలువ కలిగిన ఓటేరు చెరువు ను కొంతమంది భూ కబ్జాదారులు చెరువును పూడ్చేసి ఆక్రమించుకోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. 1925 నుండి 2014 వరకు ప్రభుత్వ రెవిన్యూ రికార్డుల్లో ఆ భూమి చెరువుగా నమోదు కాబడి ఉన్నది కానీ ఆ తర్వాత రెవెన్యూ అధికారుల చేతివాటం వల్ల ఆ భూమి ఇతరులకు కబ్జాకు గురవుతున్నదని ఆయన తీవ్రంగా విమర్శించారు తిరుపతి పరిసర ప్రాంతాల్లో అధికార పార్టీకి చెందిన కొంతమంది భూకబ్జాదారులు ఏదేచిగా భూములను కబ్జా చేస్తూ ప్రభుత్వ ప్రజా అవసరాలకు భూమిలే లేనటువంటి పరిస్థితిని తీసుకొస్తున్నారని దీనిపై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఆయన కోరారు ప్రభుత్వ భూములు లలో కలెక్టర్ కార్యాలయాలు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ఉపయోగించుకోవాలని తప్ప భూ కబ్జా దారులకు అవకాశం కల్పించకూడదని ఆయన అన్నారు భూ కబ్జాదారులు రాత్రికి రాత్రే చెరువును పూజ చేస్తూ ఉంటే సిపిఐ గుర్తించి ఆ భూమిని పరిరక్షించాలని కోరుతూ వెలుగులోకి తీసుకురావడంతో రెవెన్యూ అధికారుల్లోనూ పోలీసులను చలనం వచ్చిందని ఇలాంటి పరిస్థితుల్లోనే భూకబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తే ఇతరులకు కూడా భయం ఉంటుందని ఆయన సూచించారు సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి కి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ గారు ఫోన్ చేసి ఓటేరు చెరువును కాపాడే బాధ్యతలు తీసుకుంటున్నామని చెరువులో నింపిన మట్టిని సైతం క్లీన్ చేసి దానిని చెరువుగా మారుస్తామని మీరు ఇంకెలాంటి ఆందోళన కార్యక్రమాలు చేయవద్దని ఆయన హామీ ఇవ్వడంతో సిపిఐ దీక్షలను విరమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు అనంతరం తిరుపతి ఆర్డిఓ రామ మోహన్ గారికి వినతిపత్రాన్ని సమర్పించాం ఆర్డీవో గారు కూడా స్పందిస్తూ కచ్చితంగా కాపాడే బాధ్యతను రెవెన్యూ తీసుకుంటుందని హామీ ఇచ్చారు ఈ నిరసన దీక్షలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే శివారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ నగర కార్యదర్శి జె విశ్వనాథ్ ఉదయ్ కుమార్ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి, కె పద్మనాభ రెడ్డి, ఎం రామకృష్ణ ఏఐటీయూసీ నాయకులు ఎన్ శ్రీరాములు వైయస్ మణి , ఎన్ శివ, కె వై రాజా, అల్లాబక్షు, పి కృష్ణ , శ్రీనివాసులు , పూర్ణ, విక్రమ్ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జే నాగరాజు మహిళా సమాఖ్య నగర నాయకులు శ్రీ రత్నమ్మ విజయ, అలివేలు , ప్రమీల, పార్వతి, కళాకారులు డప్పు సూరి, హరి, జే జనార్ధన్, రాము, తదితరులు పాల్గొన్నారు

# బీమా పాలసీలపై జిఎస్టీ దందా !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిదశ ముగిసింది. మలిదశ సమావేశాలు మార్చి పదినుంచి పక్షం రోజులు జరుగనున్నాయి. ఇవే అత్యంత కీలకమైన రోజులు. విపక్షానికి ఇది నిజంగా పరీక్షాకాలం. వారు అనేకానేక సమస్యలను లేవనెత్తడానికి అవకాశం కొనితెచ్చుకోవాలి. గొడవలతో బాయ్‌కాట్లతో సమస్యలు పరిష్కారం కావు. ఇందులో అత్యంత ప్రధానమైనది జిఎస్టీ అని గుర్తించాలి. జిఎస్టీతో పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న బాదుళ్లను చర్చించాలి. ఎందుకంటే అధికార పార్టీ కాబూలీవాలాల లాగా వసూళ్లకు తెగిస్తోంది. పదేళ్లుగా పోరాటం చేస్తే..ఆదాయపు పన్నును 12 లక్షలకు చేర్చినా అందులోనూ మెలికలే పెట్టారు. మధ్యతరగతి ప్రపజలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఆర్థిక అంశాలపై పార్లమెంట్‌లో చర్చించడం లేదు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి మాత్రమే తమ వాదనలు చేస్తోంది. బిజెపి ఎంపిలు కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టుకోవడం లేదు. కుక్కిన పేనుల్లా మోడీ ముందు మోకరిల్లుతున్నారు. ఆహా మోడీ..ఓహో మోడీ అంటూ భజనలు చేయడానికే సమయం కేటాయిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడా చర్చ చేయడం లేదు. ఎవరైనా చర్చించినా దానిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎదురుదాడితో విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. జిఎస్టీపై గత పార్లమెంట్ సమావేశాల్లో ఆమె చేసిన ఎదురుదాడి ప్రసంగమే ఇందుకు నిదరర్శనం. జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై కేంద్ర ప్రభుత్వ 18 శాతం జిఎస్‌టి విధించడం అత్యంత దుర్మార్గం. ఆపద వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ కష్టాన్ని సైతం ఖజానాను నింపుకోవడానికి మార్గంగా చూడటం అమానుషం! సొంత పార్టీ నుండే వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, సీనియర్ నేతలే ఈ నిర్ణయాన్ని తప్పు పడుతున్నా మోడీ ప్రభుత్వం మాత్రం కష్టకాలంలోనూ ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేయాలనే భావిస్తోంది. అందుకే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని టాక్స్ టెర్రరిజంగా అభివర్ణిస్తున్నాయి. జిఎస్‌టిలో వివిధ వస్తువులు, సేవలపై సున్నా నుండి గరిష్ఠంగా 28 శాతం వరకు పన్నులు విధించవచ్చు. ఈ పట్టికలో చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న 18 శాతం జిఎస్‌టిని బీమాపై పాలసీలపై విధిస్తున్న కేంద్రం బంగారం పై మూడు శాతం, వజ్రాలపై 0.25 శాతం మాత్రమే పన్ను వసూలు చేస్తుండటం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, గతేడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుం టున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించడంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా దీనిని లేవెనెత్తినా..ఆయనను ఈగలాగా తీసిపారేశారు. ఆయన సూచనలకు విలువనివ్వలేదు. దీంతో పాలసీలపై పడే భారం మరింత పెరుగుతుం దన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా ఉన్నప్పటికీ రోగగ్రస్థ దేశంగా మారే ప్రమాదం ఉంది. ఆరోగ్య పాలసీలను పక్కన పెట్టి ప్రభుత్వం ఇచ్చే ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆరోగ్యశ్రీలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇది కాస్తా కార్పోరేట్ ఆస్పత్రులను ప్రోత్సహించేలా మారుతోంది. నయా ఉదారవాద విధానాలు

అమలు చేస్తున్న పాలక వర్గాలు ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. వైద్య సేవల కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడక తప్పని స్థితిని సామాన్యులకు కల్పించాయి. ప్రైవేటు రంగానికి లాభాల లెక్కలే కీలకం కావడంతో వైద్యం సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని తిరిగి పట్టాలెక్కిస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ పరిస్థితే వైద్య రంగంలో బీమా ఆవశ్యకతను పెంచాయి. గతేడాది ప్రారంభంలో దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ టి.బి రోగులపై ఒక సర్వే నిర్వహించగా 30 నుండి 61 శాతం మంది ఆర్థిక సమస్యల కారణంగా

పూర్తి స్థాయిలో చికిత్సను తీసుకోలేకపోయారని తేలింది. వీరికి ఆరోగ్య బీమా ఉండి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని ఆ సంస్థ పేర్కొంది. ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు అనేక రాష్ట్రాల్లో అమలవుతున్నప్పటికీ దేశ వ్యాప్తంగా 2021 గణాంకాల ప్రకారం 40 కోట్ల మంది ఎటువంటి ఆరోగ్య బీమా లేకుండా ఉన్నారు. మరోవైపు ప్రభుత్వ బీమా పథకాలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు వైద్య సేవలను నిరాకరిస్తున్నాయి. తాజా గణాంకాల ప్రకారం నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ బారిన పడి దేశంలో ఏటా 58 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. మెర్సర్ మార్ష్ బెనిఫిట్స్ (ఎమ్ఎమ్‌బి) హెల్త్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ఆసియా ఖండంలోని మెడికల్ క్లయిమ్‌లలో 55 శాతం క్యాన్సర్, 43 శాతం రక్తప్రసరణ వ్యవస్థ ఆధారిత వ్యాధులు ఉంటున్నాయి. మన దేశంలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. జీవన శైలిలో మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేయడం తప్పనిసరి అవసరంగా మారింది. ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంల పైనే ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరంలో 8,263 కోట్ల రూపాయలు వసూలైందని ఆనాటి కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో తెలిపారు. అది చాలదన్నట్లు మరింతగా ప్రజల నుండి వసూళ్లు చేయాలని కేంద్రం భావిస్తోంది. 18 శాతం జిఎస్‌టి విధించడం ద్వారా ఏటా 24 వేల కోట్ల రూపాయలు కేంద్ర బొక్కసానికి చేరుతున్నాయని అంచనా! ప్రజల రక్త మాంసాలతో ఖజానాను నింపాలని చూడటం సబబు కాదు. దుర్మార్గమైన ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరిచుకోవాలి. దీనిపై పోరాటం ఒక్కటే శరణ్యం. లేదా దీనిపై కేంద్రమే ఓ నిర్ణయం తీసుకుని జీవితబీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టీ ఎత్తేయాలి. పేద, మధ్య తరగతి ప్రజలు రక్తమాంసాలు వెచ్చించి కడుతున్న పాలసీలపై జిఎస్టీ విధించడం దుర్మార్గం కాక మరోటి కాదని మోడీ ప్రభుత్వం గుర్తించాలి.

# ఎంఎస్ఎంఈ ల సాధికారత తోనే.. దేశ సాధికారిక సాధ్యం..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో మెగా ఎంఎస్ఎంఈ ఔట్ రీచ్ క్యాంప్

బద్వేలు ఉదయం ప్రతినిధి




సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ల సాధికారతతోనే.. దేశ సామాజిక, ఆర్థిక పరిపుష్టి సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

గురువారం నగర శివర్లల్పని మహాలక్ష్మి ఫంక్షన్ హాలులో యూనియన్ బ్యాంకు వారు ఏర్పాటు చేసిన "మెగా ఎంఎస్ఎంఈ ఔట్ రీచ్ క్యాంపు" కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా.. వారితో పాటు యూనియన్ బ్యాంకు కడప రీజినల్ మేనేజర్ లక్ష్మీ తులసి, ఎంఎస్ఎంఈ జి.ఎం. జి.కె. సుధాకర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. కడప యూనియన్ బ్యాంకు సంస్థ.. ఎంఎస్ఎంఈ ల కోసం ప్రత్యేక ఔట్ రీచ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో వ్యాపార, పెట్టుబడి ధోరణిలో.. పారిశ్రామిక రంగం వైపు అవగాహన పెంచడం అభినందనీయం అన్నారు. ఇప్పటి వరకు ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏ బ్యాంకు కూడా నిర్వహించలేనిది.. యూనియన్ బ్యాంకు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. మన రాష్ట్ర పెట్టుబడి మూలాలన్నీ యూనియన్ బ్యాంకులో నిక్షిప్తమై ఉన్నాయని.. ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు రంగాల నుండి కోట్లాది రూపాయల పెట్టుబడి లావాదేవీలు కొనసాగుతున్నాయన్నారు

దేశంలో 10 లక్షల నుండి 120 కోట్ల పెట్టుబడితో నిర్వహించే ప్రతి పరిశ్రమను సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల క్రింద చేర్చడం జగిందన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు.. దేశం సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే.. భారీ పరిశ్రమలతో పాటు ఎంఎస్ఎంఈ ల పురోభివృద్ధి కూడా ఎంతో ముఖ్యం అన్నారు. పరిశ్రమలలో ఒక భాగంగా ఉన్న ఎంఎస్ఎంఈ విభాగాన్ని.. ఒక ప్రత్యేక పారిశ్రామిక రంగంగా ఒక పాలసీని తీసుకురావడం, అందుకు సంబంధించి "ఉద్యం" పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతోందన్నారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించే ప్రతి ఒక్కరు ఉద్యం పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని.. ప్రభిత్వం నుండి అందే అన్ని రకాల రాయితీలను పొందాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

దేశంలోనే మొట్టమొదటిగా స్వయం సహాయక సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో కుటుంబాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక సహకారంతో.. ఆర్థిక పరిపుష్టిని సాధించాయన్నారు.

జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రతీ ఒక్కరూ ఏదో ఒక రంగంలో స్వయం ఉపాధిని పొందుతున్నారంటే.. జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తోందని అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకుని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా రాణించాలన్నారు. రాబోయో రోజుల్లో ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలి కుటుంబం.. ఒక నూతన పారిశ్రామిక వేత్తగా రాణించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వం అందించే అనేక సంక్షేమ పథకాలకు వేదికగా 4యూనియన్ బ్యాంకు ముందుకు వెళుతోందన్నారు.

# చేయి జారిన సిట్టింగ్ సీటు:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిగ్ షాక్ తగిలింది తాజాగా జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకు పోయింది. అందులో సిట్టింగ్ స్థానం కోల్పోవడం రేవంత్ సీటుకు ఎసరు తెచ్చేలా ఉంది.
దేశ వ్యాప్తంగానే కాకుండా తెలంగాణలో కూడా రేవంత్ రెడ్డి సర్కారు పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోన్న ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదు. తాజాగా జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్కంటే ఒక్క సీటు కూడా అధికార పార్టీ కైవసం చేసుకోలేక పోయింది. ఇక బీఆర్ఎస్ ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నా, ఆ పార్టీ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదనే విషయం స్పష్టమైంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకం తీసుకున్న ఈ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీని ఛీ కొట్టారనే చెప్పాలి.
ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఈ స్థానాన్ని భారతీయ జనతా పార్టీ దక్కించుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిపై బీజేపీ అభ్యర్థి విజయ బావుటా ఎగరేసారు. ఇది అధికార కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ సీటు కావడంతో విమర్శలు ఎదుర్కుంటోంది. ఆరేళ్ల క్రితం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెగ్గిన కాంగ్రెస్‌కు ఇప్పుడు అధికారంలో ఉన్నా ఎదురుదెబ్బ తగిలింది. సిటింగ్ స్థానం కావడం.. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నందున తప్పనిసరిగా గెలిచి తీరాలని అధిష్ఠానం పీసీసీకి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసినా చివరికి ఓటమి తప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఓటర్ల దగ్గరకు వెళ్లి చెప్పినా ఫలితం లేక పోయింది. దీంతో సీఎం రేవంత్ కు కష్టకాలం మొదలైందనే చెప్పాలి. దీంతో ఆయన పై అసమ్మతి నేతలు ఒక్కొక్కరుగా తిరుగుబాటు చేయడానికి రెడీగా ఉన్నారు. ఇప్పటికే పక్క పార్టీ నుంచి వచ్చిన ప్యారాషూట్ నేత అయిన రేవంత్ కు సీఎం కట్టబెట్టడం పై పార్టీని ఎంతో కాలంగా నమ్ముకున్న నేతలకు మింగుడు పడటం లేదు. అయితే అధిష్ఠానం వద్ద రేవంత్ రెడ్డి పలుకుబడి ఉండటం వలన ఏమి అనలేకపోయారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలల తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ బొక్క బోర్లా పడటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంట్ డౌన్ మొదలైందనే కామెంట్స్ రాజకీయంగా వినబడుతున్నాయి.



# దన్గర్వాడీ పాఠశాల విద్యార్థిని పరామర్శించిన కలెక్టర్:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

మంకమ్మతోట లోని దన్గర్వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ కోతి వస్తుందన్న భయంతో మొదటి అంతస్తు నుంచి దూకిన బాలుడిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరామర్శించారు.
కొద్ది రోజుల క్రితం ధన్గర్ వాడి పాఠశాల 8వ తరగతి విద్యార్థి రఘువర్ధన్ పాఠశాలలో ఉండగా కోతి రావడంతో మొదటి అంతస్తు నుంచి కిందకి దూకాడు. దీంతో అతడి కాలి ఎముకలు విరిగాయి. కొద్దిరోజులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందాడు.
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బాలుడిపై ప్రత్యేక శ్రద్ధ చూపి కరీంనగర్లో మెరుగైన చికిత్స ఇప్పిస్తున్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రఘు వర్ధన్ తో మాట్లాడారు. భయం వీడాలని, బాగా చదువుకోవాలని సూచించారు. అవసరమైన పుస్తకాలు తెప్పిస్తానని చెప్పారు.
అనంతరం ఆసుపత్రిలో త్వరలో ప్రారంభించనున్న క్రిటికల్ కేర్ విభాగాన్ని సందర్శించారు. ఈ భాగంలో రోగుల కోసం ఏర్పాటు చేయబోయే సౌకర్యాలు పట్ల ఆస్పత్రి సూపరింటెండెంట్ కు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ ఎం ఓ డాక్టర్ నవీనా ఉన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై జగన్ అనుచిత వ్యాఖ్యలు

**ఖండించిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మార్చి 06



ఎదుటి వ్యక్తిని గౌరవించలేని జగన్ మోహన్ రెడ్డి, అధికారం, అహంకారంతోని విర్రవీగి 151 సీట్ల నుంచి 11 సీట్లకు వచ్చినా గానీ, ఎదుటి మనిషి పట్ల ఇప్పటికి కూడా గౌరవించే విధానంలో ఎక్కడా కూడా మార్పు రాలేదు అని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలో నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడు అన్నారు. వైసిపి అధికారంలో ఉండగా అవినీతి, అక్రమాలు, అహంకారంతో విర్రవీగటమే కాకుండా ఆనాడు చంద్రబాబునాయుడుని, లోకేష్ ని,పవన్ కళ్యాణ్ ని, వారి కుటుంబ సభ్యులను కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటమే కాకుండా, ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చెయ్యడం వల్ల రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని అధికారములో నుంచి దించి వేయడమే కాకుండా, ప్రతిపక్ష హోదా కూడా రాకుండా 11 సీట్లకే పరిమితం చేసినప్పటికీ జగన్మోహన్ రెడ్డికి ఇంకా సిగ్గు రాలేదు అని అన్నారు. డిప్యూటీ సీఎం గా ప్రభుత్వంలో ప్రముఖమైన స్థానంలో ఉన్న ఒక వ్యక్తిని పట్టుకొని ఆ విధంగా మాట్లాడడమనేది దిగజారుడుతనం అన్నారు.
తల్లిని, చెల్లిని బజారుకు ఈడ్చి, సాంప్రదాయాలను గౌరవించలేని వ్యక్తి, కుటుంబ సభ్యులనే గౌరవించలేని వ్యక్తి, ఇంకా ఎదుటి వ్యక్తులను ఎలా గౌరవిస్తారనేది అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది సమాజంలో ఇలాంటి వ్యక్తులను రాజకీయాల నుంచి కాదు, సమాజం నుంచి జగన్ లాంటి వ్యక్తులను వెలివెయ్యాలి అని యరపతినేని శ్రీనివాసరావు అన్నారు.

# బిజెపి దక్షణ మండలాధ్యక్షుడిని పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ....

కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)



గురువారం:- ఆదోని పట్టణంలో ఇటీవల హృదయ సంభంధమైన అనారోగ్యంతో మధు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆదోని పట్టణం దక్షిణ మండలం అధ్యక్షుడు మహాబూబ్ బాషాని కర్నూలు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస గారు మధు హాస్పిటల్ కి వెళ్లి భాషా ఆరోగ్య విషయాలను తెలుసుకొని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండీ డాక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి భాషా ఆరోగ్య పరిస్థితిని జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ గారికి వివరించారు. భాషాకు మంచి వైద్యం అందిస్తున్నందుకు హాస్పిటల్ యాజమాన్యానికి రామకృష్ణ గారు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా మహబూబ్ బాషా త్వరగా కోలుకుని మునుపటిలా భారతీయ జనతా పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే శక్తిని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో 35వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ,18వ వార్డు కౌన్సిలర్ చిన్న,యువరాజు, అడ్వకేట్ లోకేష్, రామకృష్ణ, రఘు, సంజయ్, మహేష్ నాయక్, రమేష్ ఆచారి మొదలైన వారు పాల్గొన్నారు.

## త్వరలోనే నియోజకవర్గానికి మరో వెయ్యి కోట్ల అభివృద్ధి నిధులులిబి

# శిఖండి రాజకీయాలు మానుకోవాలి

ఉదయం న్యూస్ వనపర్తి




నెంబర్ 4 అని చెప్పుకున్న వ్యక్తిని నేల కేసి కొట్టిన నియోజకవర్గ ప్రజలుకడుపులో కత్తెర్లు పెట్టుకున్న నాయకుల తీరు మారాలి వనపర్తి నియోజకవర్గ చరిత్రలో మాజీ శాసనసభ్యుల పేర్లను చిరస్థాయిగా నిలిపాముఖ్యమంత్రి సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలువిలేకరుల సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గంలో 14 నెలల్లో 1000 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని....
త్వరలోనే మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు అనుమతులు తీసుకురానున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారుఈనెల 2వ తేదీ ఆదివారం రోజున వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మండల నాయకులకు, కళాకారులకు, మహిళలకు, యువకులకు, బహిరంగ సభ విజయవంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...
వనపర్తి నియోజకవర్గంలో %ఎశ్రీఖ% గా ఉత్తమ సేవలందించిన మాజీ శాసనసభ్యులు గుమ్మడం జయరాములు యాదవ్, ప్రజా డాక్టర్ బాలకిష్టయ్య గార్లకు సముచిత స్థానం కల్పించేందుకు వారి పేర్లను ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, ప్రభుత్వ ఆసుపత్రిలకు పెడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఇందుకు ముఖ్యమంత్రివర్యులు సానుకూలంగా స్పందించి వెంటనే ప్రభుత్వ అనుమతులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారువనపర్తి నియోజకవర్గంలో కొందరు నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తున్నారనివారు నేరుగా ఏం చేయలేక ఇతరులను బలిచేస్తూ తెరచాటుగా రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు గతంలో రాష్ట్రంలోనే నెంబర్ 4 అని చెప్పుకునే నాయకులను వనపర్తి నియోజకవర్గ ప్రజలు నేలకేసి కొట్టారని అయినా బుద్ధి రాలేదని ఆయన విమర్శించారుగతంలో ఐటి టవర్ నిర్మాణానికి మంజూరీలు తీసుకొచ్చామని ప్రగల్భాల్ పలికిన నాయకులు అందుకు సంబంధించిన జీవోలను తీసుకురావడంలో ఎందుకు విఫలమయ్యారని ఆయన ప్రశ్నించారుఔటర్ రింగ్ రోడ్డుకు నిర్మాణానికి తామేదో శ్రమించి అనుమతులు తీసుకొచ్చామని చెప్పే నాయకులు అటవీ శాఖ అనుమతులు లేకుండానే రింగ్రోడ్డు ఎలా పూర్తవుతుందన్న ఆలోచన ఎందుకు చేయలేదని %ఎశ్రీఖ% ప్రశ్నించారు కేవలం పేపర్ల మీద అభివృద్ధి చూపిస్తే నియోజకవర్గం అభివృద్ధి కాదని ఆయన చెప్పారునేడు ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి కొత్త జీవోలతోనే పనులు ప్రారంభించామని పాత జీవోలపై పనులు ప్రారంభించేంత క్యారెక్టర్ మాకు లేదన్నారు

కేవలం 5 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి వనపర్తి నియోజకవర్గంలో విధ్వంసం సృష్టించారని, కేవలం స్వార్థ రాజకీయాల కోసం స్వలబ్ధికోసం పనులు చేపట్టారే తప్ప పూర్తిస్థాయి అభివృద్ధి పై దృష్టి సారించలేదని ఆయన విమర్శించారు

గతంలో చేపట్టిన పనులకు జీవోలు తెచ్చారని చెప్పే నాయకులు ఒక విషయం మర్చిపోయారని వారి హయాంలో చేపట్టిన గత పనులైనటువంటి కల్వకుర్తి ఎత్తిపోతలకు బొక్కలు కొట్టి తామే సాధించామని చెప్పడం సిగ్గుచేటు కాదా.. అని ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారుకొందరు నాయకులు కడుపులో కత్తెర్లు పెట్టుకుని నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్నారని అలాంటి రాజకీయాలు సరికావని ఇప్పటికైనా అభివృద్ధి పనుల పై దృష్టి సారించి ముందుకెళ్తే నియోజకవర్గం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆయన హితవు పలికారుగొల్లపల్లి కొత్త రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలోనే
ప్రభుత్వ %జూ%అనుమతులను తీసుకొస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు నియోజకవర్గంలోని ఒక్కో గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం 20 లక్షలు నిధులు మంజూరు చేయించేందుకు ప్రభుత్వానికి నివేదికలు సమర్పించామని ఎమ్మెల్యే తెలిపారుఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, గంధం శరవంద, రవి యాదవ్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెర్నేకల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ఉదయం న్యూస్ :దేవనకొండ మార్చ్ 6



తెర్నేకల్ గ్రామంలో ఈనెల 11వ తేదీన జరగనున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్న మాధవ స్వామి తిరుణాల సందర్భంగా తెర్నేకల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారు.. కబడ్డీ విజేతలకు మొదటి బహుమతి 30,000/-
రెండవ బహుమతి 20,000/-
మూడవ బహుమతి 10,000/- గా ఇవ్వబడుతుంది. కావున ఆసక్తిగల క్రీడాకారులు 10వ తేదీ లోపు తమ యొక్క టీములను నమోదు చేసుకోవలసిందిగా ఉద్యోగ సంఘ నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు.. మరిన్ని వివరాలకు క్రింది ఫోన్ నెంబర్లు సంప్రదించగలరు..9491869398,9603044700

# బాధ్యతలను గుర్తుచేస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం:

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం లేదా ప్రపంచ కార్మికుల పండుగ మే. డే వంటి ప్రధాన తేదీలు నూతన సంవత్సరంలా సరదాగా చిందులేసే సందర్భాలు కావు. మనం అనుభవిస్తున్న మెరుగైన జీవనప్రమాణాలకు ఎందరెందరు, ఏఏ సందర్భాలలో, ఎన్నెన్ని త్యాగాలు చేశారో ఇటువంటి సందర్భాల్లోనైనా గుర్తు చేసుకోవాలి. అంతేకాకుండా ప్రస్తుత సమాజంలో కూడా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, ఆర్థిక సమానత్వానికి నోచుకోని అభాగ్యుల కోసం మన వంతు కృషిగా ఏం చేయగలమనే ఆలోచనలకు పదును పెట్టే అవకాశాలుగా భావించాలి.
చారిత్రక సందర్భాలను సామాజిక చైతన్య పూర్వక దిశలో కాకుండా సంబరాలుగా జరుపుకునే విష సంస్కృతి ప్రస్తుత రోజుల్లో చాప కింద నీరులా ప్రవహిస్తుంది. స్త్రీలకు ఓటు హక్కు లేని, ఆస్తి హక్కు లేని, ఇది దానంతట అది జరిగింది కాదు. ఎందరో త్యాగాల వల్ల, మరెందరివో బలిదానాల వల్ల మాత్రమే సాధించబడిందని మరిచి పోకుడదు.
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పోరాటాలకు ప్రతీక,
మహిళా దినోత్సవం రోజున ఒకరికొకరు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలుపుకొని, యాజమాన్యాలు ఇచ్చే చిన్నపాటి బహుమతులు తీసుకోని, సరదాగా కాసేపు ఆట పాటలతో గడిపి కావాల్సిన విందును ఆరగించి, తర్వాత ఇంటికి వెళ్ళడం లాంటివి ఎక్కువ సంతోషాన్ని ఇస్తున్నట్లు అనిపించవచ్చు. ఇలాంటివి చేయ కూడదని కాదు. వేరే ఏ సందర్భంలోనైనా ఇలాంటి కార్యక్రమాలు చేయవచ్చు.
అయితే, చారిత్రక సందర్భాల ఇతివృత్తాన్ని పెడచెవిన పెడితే ఇలాంటి కార్యక్రమాలకు అవకాశాలు ఎంత మాత్రం ఉండవని గుర్తుంచుకోండి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పోరాటాలకు ప్రతీకగా కాకుండా ఒక్కసారిగా పడిపోయిన జీతాలు:
తమ పిల్లల విషయంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం అంటే విద్యా బుద్ధులు నేర్పించి, ఉద్యోగస్తులుగా స్థిరపరిచి, కావాల్సినవన్నీ స్థిరాస్తులు సమకూర్చడమేనని అనుకుంటాం. కానీ, ఇటువంటివి చాలా వరకు పాక్షికంగా మాత్రమే చూడాలి.
ఒక మనిషి ఆర్థిక సామాజిక సమానత్వం తాను జన్మించే ప్రదేశాన్ని బట్టి ఉంటుందట. ఒకే సమయంలో అమెరికాలో ఇండియాలో పుట్టిన పిల్లలను చూస్తే అమెరికా పౌరుడికి 80% సంపద ఎక్కువ.. అంటే మన పిల్లలకు సమకూర్చుకోవాల్సినవి విద్య, ఉద్యోగాలు, ఆస్తులు మాత్రమే కాదు. అవన్నీ పుష్కలంగా ఉంచగల సమాజం కూడా ఉండాలి. అలాంటి సమాజం ఏర్పడడానికి జరిగిన కృషిలో మన పాత్ర ఎంత? ఇంకా మిగిలి ఉన్నది ఎంత? ఇలాంటి అవగాహనను పెడచెవిన పెట్టడమంటే మన పిల్లలకు భవిష్యత్తు ప్రమాదాన్ని మనమే కల్పిస్తున్నట్టు. అలాగని అందరూ ఉద్యమకారుల్లా తిరగబడాల్సిన అవసరం లేదు. కానీ ప్రతి సమూహానికి లభించిన అవకాశాల్లో ప్రతిస్పందించే అలవాటు చేసుకోవాలి.
చాలా మెరుగైన సమాజంలో ఉన్నాం, స్త్రీలకు అన్ని రకాల హక్కులున్నాయని భావించేవాళ్లు గుర్తు పెట్టుకోవాల్సిందేమంటే 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో మహిళల అక్షరాస్యత ఇంకా 75 శాతానికి కూడా చేరలేదు. 35% గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో సతమతమవుతున్నారు. ఐదేళ్లలోపు చిన్నారుల్లో 40% కుంటుబడి ఎదుగుతున్నారు. గృహహింస చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా గృహ హింస బారిన పడుతున్న వారి సంఖ్య మాత్రం తగ్గలేదు. ప్రభుత్వ రంగాలు ప్రభుత్వ డిపార్ట్మెంట్‌లో తప్ప ఎక్కడ కూడా స్త్రీలకు పురుషులతో సరిసమానమైన వేతనాలు అందడం లేదు. పెన్షన్ పొందుతున్న వృద్ధుల్లో 30% మంది పురుషులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు. 70% మంది మహిళా పెన్షన్‌దారులు తిండికి నోచుకోలేనంత నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఇలాంటి ఘోరాతి ఘోరమైన మనకు సమయం లేకపోయినా అలాంటి సంఘాలకు చేయూతనివ్వడం నేటి అవసరమని మరిచిపోతే ఎలా, విచక్షణతో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలాంటి ప్రత్యేక సందర్భాలను జరుపుకోవాలనే చైతన్యం మనల్ని విడిచి పోకూడదు.. తెలంగాణ చేనేత ఐక్యవేదిక స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## నారీ రత్న" ఉమెన్ ఆఫ్ ఎక్సెలెన్స్ 2025 అవార్డు కు కనుమూరి రాజ్యలక్ష్మి ఎంపిక



నరసరావుపేట, ఉదయం న్యూస్, మార్చి 06

: సాహిత్యసేవా రంగాలలో వినూత్న ఒరవడిని సృష్టిస్తున్న అంతర్జాతీయ సాంస్కృతిక, సామాజిక సంస్థ శ్రీ శ్రీ కళావేదిక మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి సంయుక్త సౌజన్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవము సందర్భంగా నరసరావుపేటకు చెందిన కనుమూరి రాజ్యలక్ష్మి "నారీ రత్న " ఉమెన్ ఆఫ్ ఎక్సెలెన్స్ 2025 అవార్డుకు ఎంపికయ్యారు. వృత్తి రీత్యా లెక్చరర్ గా, ప్రధానోపాధ్యాయురాలు గానే కాకుండా ప్రవృత్తి రీత్యా సాహితీవేత్తగా, కవయిత్రిగా, కాలమిస్ట్ గా , ప్రస్తుత టిడిపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి గా వీటితో పాటుగా ఎన్నో సామాజిక, సేవా మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడంలో చేస్తున్న అవిరళ కృషికి గాను అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ అవార్డును ఈ నెల మార్చి 9న విజయవాడలో అందించటం జరుగుతుంది. ఈ సందర్భంగా కనుమూరి రాజ్యలక్ష్మి సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ B C F రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలిలి

ఉదయం న్యూస్ వనపర్తి



తెలంగాణ రాష్ట్రంలోని ఇంటర్మీడియట్, ఫార్మసీ, బిటెక్, తదితర డిప్లమా కోర్సులలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు గత 11 సంవత్సరాలుగా చెల్లించనందున ఆయా విద్యాసంస్థలు విద్యార్థులను బలవంత పెట్టి ఫీజులు వసూలు చేస్తూ ఫీజులు ఇవ్వనటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వనందున వారి యొక్క విద్యా సంవత్సరం నష్టపోతున్నారు అదేవిధంగా ఆ విద్యార్థులు జీవితంలో ఎటుకాకుండా ఉండిపోతున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దశలవారీగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని ఈ విద్యార్థులు ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులు ఉంటున్నారు కాబట్టి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష పండుగ మారుతున్నది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి. లేదా ప్రైవేట్ విద్యాసంస్థలకు గైడ్లైన్స్ జారీ చేసి విద్యార్థులకు వారి సర్టిఫికెట్లు కోర్సు పూర్తయిన వెంటనే ఇచ్చే విధంగా ఆదేశాలైన స్పష్టంగా జారీ చేయాలి జీవో విడుదల చేయాలి. ఒకవేళ ఫీజు రియంబర్స్మెంట్ విషయం ప్రభుత్వం పరిష్కరించకపోతే బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ వాసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించిందిఆ క్రమంలో కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి ఫైనల్ చేశారు లేత నీలి రంగులో ఈ కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత అధికారులను ఆదేశించారు. అలాగే రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాని ఖరారు చేశారు.ఇక రేషన్ కార్డుపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న వారికి కూడా కొత్త కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి వారందరికీ కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## ఎమ్మెల్సీ ఛాంపియన్ ట్రోఫీ బీజేపీదే:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్







ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు గుణపాఠమిది హిందూ సమాజమంతా కాంగ్రెస్ కు ఇచ్చిన రంజాన్ గిఫ్ట్ ఈ తీర్పు.
బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్
ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు
డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ చెంప చెళ్ళుమన్పించారు
నోట్లు పంచినోళ్ల గూగుల్ పే లెక్కలన్నీ తీస్తాం, ఎవరినీ వదిలిపెట్టబోం
కాంగ్రెస్ పై యుద్ధ భేరీ మోగిస్తున్నాం.
దమ్ముంటే తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించండి
ఇకపై ఏ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదే
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్:
గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుతో అంబురాన్నింటిన సంబురాలు
కార్యకర్తలతో కలిసి సంబురాలు చేసుకున్న సంజయ్
కరీంనగర్ తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఛాంపియన్ ట్రోఫీ లో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమన్నారు. ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే హిందూ సమాజమంతా కాంగ్రెస్ ను ఓడించి ఆ పార్టీకి రంజాన్ గిఫ్ట్ ఇచ్చారని పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్ చెప్పిన బండి సంజయ్ బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు తెలిపారు. డబ్బులు పంచి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. నోట్లు పంచిన వారిని వదిలిపెట్టబోమని, గూగుల్ పే వివరాల లెక్కలు తీస్తున్నామని తెలిపారు.
కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ విక్టరీ గుర్తును చూపిస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ ఏమన్నారంటే?
బీజేపీ విజయానికి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలందరికీ హ్యాట్సాఫ్. టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించిన ఓటర్లకు శిరస్సు వంచి వందనాలు చెబుతున్నా. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది నాలుగో విజయం. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేల తోపాటు టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు సాధించాం.
నరేంద్రమోదీ నీతి, నిజాయితీ పాలనను, తెలంగాణకు కేంద్రం కేటాయించిన నిధులను గుర్తించడంతోపాటు కార్యకర్తలు చేసిన పోరాటాలును గుర్తు చేసుకుని అద్భుతమైన విజయాన్ని అందించినందుకు చాలా సంతోషంగా ఉంది.
మా కార్యకర్తలు టీచర్లు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన చేసిన పోరాటాలను గుర్తు చేశాం. లాఠీదెబ్బలను, జైలుకు వెళ్లిన సంఘటలను గుర్తు చేసినం. మోదీ ప్రభుత్వం ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను రాయితీ ఇవ్వడంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. అవన్నీ గుర్తు చేసినం మా పక్షాన నిలబడ్డందుకు అనందంగా ఉంది.

## ఇకపై అలాంటివి చెల్లవు రిలేషన్‌షిప్ అత్యాచార కేసులపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు..!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



సుదీర్ఘ కాలం పాటు ఓ వ్యక్తితో సహజీవనం చేసి ఆ తర్వాత తనను పెళ్లి పేరుతో మోసం చేసి శారీరక సంబంధం పెట్టుకున్నాడంటూ మహిళలు పెట్టే అత్యాచారం కేసులు చెల్లవంటూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.
అలాంటి సందర్భాలలో పెళ్లి చేసుకుంటాననే హామీతో మాత్రమే వారి మధ్య శారీరక సంబంధం ఏర్పడిందని కచ్చితంగా నిర్ధారించలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. లివ్-ఇన్ పార్ట్నర్ అత్యాచారం చేశాడని ఆరోపించిన బ్యాంకు అధికారిపై క్రిమినల్ చర్యలను రద్దు చేస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. వివాహం చేసుకుంటానని చెప్పడంతోనే అతనితో 16 సంవత్సరాలుగా శారీరక సంబంధం పెట్టుకున్నానని ఆరోపించిన మహిళా లెక్చరర్ దాఖలు చేసిన పిటిషన్ను న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది.
ఇద్దరు వ్యక్తులు బాగా చదువుకున్నారని, ఇష్టపూర్వకంగా ఏకాభిప్రాయ సంబంధాన్ని కొనసాగించారని, వేర్వేరు పట్టణాల్లో నివసిస్తున్నప్పటికీ తరచుగా ఒకరి ఇళ్లను ఒకరు సందర్శించేవారని కోర్టు అభిప్రాయపడింది. ఈ కేసు లవ్ ఫెయిల్యూర్ లేదా లివింగ్-ఇన్ బ్రేకప్గా కోర్టు పరిగణించింది. 16 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు సన్నిహిత సంబంధం కొనసాగినందున, వారి మధ్య16 సంవత్సరాల పాటు లైంగిక సంబంధాలు నిరంతరాయంగా కొనసాగాయి, వారి బంధంలో నిందితుడు ఎప్పుడూ బలవంతం లేదా పెళ్లి పేరుతో మోసం చేశాడని అనుకోలేం,
ఎందుకంటే దాదాపు 16 ఏళ్లుగా వాళ్లు కలిసే ఉన్నారు. ఇన్నేళ్ల పాటు అతను కేవలం పెళ్లి చేసుకుంటాననే మాట చెబుతూ ఆమెను లైంగికంగా వాడుకున్నాడని కచ్చితంగా చెప్పలేం. ఇద్దరి పరస్పర అంగీకరంగాతోనే వారి మధ్య శారీరక సంబంధం ఏర్పడి ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. పెళ్లి పేరుతో మోసం చేశాడని భావించినప్పటికీ, కేవలం పెళ్లి చేసుకుంటాడనే నమ్మకంతోనే ఇన్నేళ్లు ఆమె అతనితో శారీరక సంబంధం పెట్టుకుందని భావించడం సరికాదని కోర్టు పేర్కొంది. బంధం ఎక్కువ కాలం కొనసాగినప్పుడు అటువంటి వాదనలు విశ్వసనీయతను కోల్పోతాయని కోర్టు వెల్లడించింది.

## ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న కలెక్టర్

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మెదక్– నిజామాబాద్–కరీంనగర్–ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డికి గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల పరిశీలకులు బుద్ధ ప్రకాష్ జ్యోతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్.



## హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీక రాయచోటి

రాయచోటి మార్చి 6 :(ఉదయం ప్రతినిధి)

హిందూ ముస్లింల ఐక్యతకు జాతీయ సమైక్యతకు ప్రతీక రాయచోటి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు
గురువారం రాయచోటి లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలో ఇక్కడ స్థానికంగా ఉన్న హిందూ ముస్లిం సహోదరులు అందరూ బాగా కలిసిమెలిసి ఉన్నామని, ఇరువురి పండుగలను కలసికట్టుగా ఆనందంగా ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ జరుపుకుంటున్నామని చెప్పారు అయితే రెండు రోజుల క్రితం రాయచోటి వీరభద్రస్వామి పార్వేట ఉత్సవంలో జరిగిన చిన్నపాటి అల్లర్లు దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఈ అల్లర్లు కూడా బయటనుంచి వచ్చిన వ్యక్తులే సృష్టించారని అనుమానం వ్యక్తం చేశారు. గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవాలు పారమండపం వద్దకు రాగానే చుట్టుపక్కల నివాసమున్న ముస్లిం సోదరులందరూ వారిని ఎంతో సోదర భావంతోగౌరవించి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కీర్తిశేషులు షౌకత్ మరియు వారి అన్నదమ్ములు చుట్టుపక్కల ఉన్న ముస్లిం సోదరులు ఎన్నో సంవత్సరాల నుండి భక్తాదులకుఅన్నదాన కార్యక్రమం కూడా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జరిగిన ఘటనలో గమనిస్తే పల్లకి వెనక భాగం నుండి రాయచోటి వాసులు కాకుండా ఇతరులు వచ్చి ఈ ఘటనకు దారి తీసిన కారణాలు స్పష్టంగా కనబడుతున్నాయి కావున ఎస్పీ గారు వీటిపై లోతుగా విచారించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిమరియు వారి తండ్రి మాజీ శాసనసభ్యులు నాగిరెడ్డి ముస్లింల కష్టనష్టాల్లో పాలుపంచుకుంటూ ముస్లిం లకు ఎంతో సన్నిహితంగా ఉండేవారని తెలిపారు కొన్ని రోజుల ముందు జరిగిన ఘటనలో కూడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎవరిపై కూడా కేసులు పెట్టకుండా ఎంతో కృషి చేశారని తెలిపారు అప్పట్లో కూడా మతసామరస్యం కొరకు ఇరు వర్గాలతో చర్చించి రాయచోటి ప్రశాంతంగా ఉండాలని కోరారు .ఇప్పుడు జరిగిన ఘటనలో కూడా ఎస్పీ గారికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇరువర్గాలపై కేసులు పెట్టవద్దని ఎంతో కృషి చేశారని తెలిపారు రాయచోటి ఎమ్మెల్యే మరియు రాష్ట్ర మంత్రిగా ఎంతో ప్రేమతో రాయచోటిలో ముస్లింలు ఎక్కువగా ఉన్నారు వారి కొరకు ప్రత్యేకంగా షాది ఖానా కావాలి ప్రస్తుత షాది ఖానా లో వసతులు లేవు అని అనేక వసతులతో నూతన షాదీఖానాలను నిర్మించాలని ఒకటిన్నర ఎకరా స్థలము కూడా షాదీ ఖానా కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు .అలాగే ఖాబ్రాస్తాన్ స్థలం కూడా పరిశీలించడం జరిగిందని తెలిపారు నూతన మసీదులకు ప్రహరీ గోడలకు మరియు నూతన మసీదుల ఇమామ్ మోజోన్ల వేతనాల గురించి ఆ మసీదుల పేర్లనువాఖఫ్ సీఈఓ గారికి కూడా ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు ఇలా ముస్లింలపై ఎంతో చిత్తశుద్ధితో రాయచోటిలో ముస్లింలను అభివృద్ధి చేయాలా అని ఆయన ముందుచూపుతో వెళ్తుంటే ఆయనపై కొంతమంది ఓర్వలేక సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి అని గాజుల ఖాదర్ భాషా హితువు పలికారు మా ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కూడా బంగ్లా కూడలిలో ప్రసంగిస్తున్న సమయంలో అజా వినిపించిన వెంటనే ప్రసంగం ఆపివేయడం జరిగింది అని చెప్పారు . మరియు తానా దగ్గరికి వచ్చేటప్పుడు కూడా పార్టీ పాటలు పెట్టకుండా ముస్లిం మనోభావాలను గౌరవించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అంటే సెక్యులరిజం పార్టీ . తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు ఒకరి మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించడు. రాయచోటి పట్టణంలో కూడా అనాదిగా వస్తున్న ఒక సాంప్రదాయము టానా వద్ద జామియా మసీదు మరియు చూనా మసీదు ఈ మసీదులకు దూరం కేవలం నూరి మీటర్లు మాత్రమే ఇక్కడ ఎప్పటినుండి వస్తున్న ఆచారం ప్రకారంగా ముస్లిం మనోభావాలు దెబ్బతీయకుండా హిందూ సహోదరులు కూడా ఎటువంటి .

## ఎన్నికల్లో గెలుపోటములు సహజం: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

రంజాన్ గిఫ్ట్ ఇచ్చానంటూ మాట్లాడుతున్న బండి సంజయ్ వ్యాఖ్యలు ఆయన రాజకీయ అవగావానలేవింకి నిదర్శనంగా ఉన్నాయి.
దమ్ముంటే బిజెపి నేతలు కేంద్రం నుంచి వచ్చే నిధులు పనులు తీసుకురావాలి
రామగుండం నుంచి హైదరాబాద్ వరకు ఎయిట్ లైన్ రహదారి నిర్మాణం చేపట్టాలి
ఇదంతా బీఆర్ఎస్ బిజెపి మైత్రిని తెలిపే ముచ్చట రెండూ కలిసి కాంగ్రెస్ ను ఓడించాలని ప్రయత్నించాయి.
కేసీఆర్, హరీష్ రావు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి జిల్లాల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితేఅభ్యర్థులను పెట్టకుండా బిజెపితో కుమ్మక్కయ్యారు ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు.
కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు
హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గతంలో టూరిజం ఆర్కియాలజీ మినిస్టర్ గా ఉండి హైదరాబాద్ కు చేసింది ఏంటి అని ప్రశ్నిస్తున్న?రాష్ట్రం పట్ల బీజేపీ ఇప్పటికే వివక్ష చూపుతూనే ఉంది తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో బిజెపి ఎంపీలు ఎందుకు కృషి చేయడం లేదు కేటీఆర్, కేసీఆర్, హరీష్ ఎటు ఓటు వేశారో చెప్పాలిబీజేపీ చెల్లని ఓట్ల అంత మెజార్టీ కూడా రాలేదుఎందుకు అంత మిడిసిపాటు,ఎమ్మెల్సీ ఎన్నికల్లో తక్కువ తేడాతో ఓటమి పాలయ్యాము
ఓటమిపై సమీక్షించుకుంటాముఈ ఓటమి భవిష్యత్ పై ఎలాంటి ప్రభావం చూపించదు.

## సచివాలయం వార్డు పరిపాలన కార్యదర్శి గిరిబాబు సస్పెండ్

### బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి


బద్వేలు ఉదయం ప్రతినిధి




బద్వేల్ పురపాలక సంఘంలోని రామాంజనేయనగర్ సచివాలయం వార్డ్ పరిపాలన కార్యదర్శి కోన గిరి బాబు విధుల్లో అలసత్వం వహించడంతో పాటు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు అయి ఫోన్ లో కూడా అందుబాటులోకి రాకపోవడం తో సస్పెండ్ చేస్తూ బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేలలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కమీషనర్ తెలిపార


## బద్వేలు మున్సిపాలిటీలో పట్టపగలు చోరీ.


బద్వేలు ఉదయం ప్రతినిధి





బద్వేల్ మున్సిపాలిటీ మడకలవారిపల్లె జాతీయ రహదారి 67 రోడ్డు పక్కనే ఎవరూ లేని ఇంటికి తాళాలు పగలగొట్టి గురువారం దొంగలు చొరపడ్డారు దాదాపు 20 తులాల బంగారు , 30 వేలు నగదు చోరీకి గురైందంటున్న బాధితులు
పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి బాధితులను విచారించి కేసు నమోదు చేశారు

# సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..









సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.

ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?

ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.

# ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..



పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది. గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.

# చుండ్రు సమస్య తగ్గట్లేదా..?











చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.

చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయిల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?

టీ ట్రీ ఆయిల్..టీ ( టీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.


కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఫిట్‌నెస్ మెరుగుపడితే..
## ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు.

అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ప్రోస్టేట్ గ్రంధి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. స్మెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రోటీన్లూ, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.

అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.

సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

# వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..











వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది.

పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి.

ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..

గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.

జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.

డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

# అల్లం టీ రోజూ తాగితే..
## ఈ ప్రయోజనాలు మీ సొంతం..!



మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే.. అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది. అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు.. కడుపుని శాంతపరచి.. చంచలమైన భావాలను తగ్గిస్తుంది. బరువు కంట్రోల్‌లో ఉంటుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తా యి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని సూచిస్తున్నారు.

# ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్.. పారిశ్రామిక దిగ్గజాలకు పద్మ అవార్డులు

కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో 10 మంది పారిశ్రామిక దిగ్గజాలు ఉన్నారు. వీరిలో అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజం ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్ ప్రకటించారు. పది మందిలో అరుంధతీ భట్టాచార్య, పవన్ గోయెంకా, ఓంకార్ సింగ్ పహ్వా వంటి ప్రముఖులు ఉన్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో 10 మంది వాణిజ్య, పరిశ్రమల విభాగానికి చెందిన దిగ్గజాలు ఉన్నారు. వీరిలో అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామికవేత్త, భారత్‌లో వాహన పరిశ్రమ శరవేగంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేసిన ఒసాము సుజుకీ (94) ఉన్నారు. మరణానంతరం ఆయనకు పద్మ విభూషణ్ ప్రకటించారు. జపాన్‌కు చెందిన వాహన సంస్థ సుజుకీ మోటార్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఆయన. భారత ప్రభుత్వంతో కలిసి మన దేశంలో మారుతీ సుజుకీ సంస్థను స్థాపించారు. ఇప్పుడు ఆ సంస్థ దేశంలోనే అగ్రగామి వాహన సంస్థగా ఎదిగింది. 1981 సమయంలో ఒసాము తీసుకున్న సాహసోపేత నిర్ణయమే ఈ సంస్థ ఆవిర్భావానికి కారణంగా చెబుతారు. 2007లో మారుతీ ఉద్యోగ్ లిమిటెడ్ సంస్థ నుంచి భారత ప్రభుత్వం వైదొలిగింది. దీంతో సుజుకీ మోటార్ మెజార్టీ వాటా దక్కించుకుంది. మారుతీ సుజుకీ ఇండియా పేరు మార్చి సేవలందిస్తున్నారు. గత శనివారం ప్రకటించిన పద్మ అవార్డుల్లో ఒసాము సుజుకీకి పద్మ విభూషణ్ ఇచ్చి సత్కరించింది కేంద్రం.



ఇక నల్లి సిల్క్స్ అధినేత కుప్పుస్వామి చెట్టికి పద్మ భూషణ్ ప్రకటించింది కేంద్రం. 1958 నుంచి నల్లి సిల్క్స్ కంపెనీని నిర్వహిస్తున్నారు. 2000లో తమిళనాడు ప్రభుత్వం నుంచి కలైమామణి, 2003లో కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ పురస్కారాలతో సత్కరించాయి. ఆయన 1940లో కాంచీపురంలో పద్మశాలీ కుటుంబంలో జన్మించారు. భారత పారిశ్రామిక రంగంలో తనదైన ముద్ర వేశారని చెప్పవచ్చు. ఇక పారిశ్రమక రంగంలో మరో వ్యక్తికి పద్మ భూషణ్ లభించింది. ఆయనే జైడస్ లైఫ్ సైన్సెస్ ఛైర్మన్ పంకజ్ పటేల్. ప్రస్తుతం ప్రపంచ 100 మంది ధనవంతుల్లో ఒకరిగా 24వ ర్యాంకులో కొనసాగుతున్నారు. విటమిన్ల తయారీ కోసం 1952లో ఆయన తండ్రి స్థాపించిన క్యాడిలా హెల్త్ కేర్‌లో 1976లో చేరి ప్రస్తుతం ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

పద్మ శ్రీ అందుకున్న వాణిజ్య దిగ్గజాల్లో అరుంధతీ భట్టాచార్య ఉన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 1977లో పీఓగా చేరి 2013లో ఆ బ్యాంకు ఛైర్ పర్సన్‌గానూ సేవలందించారు. ఎస్‌బీఐ తొలి మహిళా ఛైర్ పర్సన్‌గానూ రికార్డ్ సృష్టించారు. మరోవైపు.. పద్మ శ్రీ అందుకున్న పారిశ్రామిక దిగ్గజాల్లో పవన్ గోయెంకా ఉన్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ ఎండీగా పదవీ విరమణ చేసిన ఆయన ప్రస్తుతం భారత్ స్పేస్ ప్రోగ్రామ్ ఇన్‌స్పేస్ ఛైర్మన్‌గా ఉన్నారు. పద్మ శ్రీ అవార్డు అందుకున్న మిగిలిన వారిలో ఓంకార్ సింగ్ పాహ్వా (అవాన్ సైకిల్స్), ప్రశాంత్ ప్రకాస్ (యాక్సెల్ పార్ట్నర్స్), ఆర్జీ చంద్రమోగన్ (హాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్స్), సాలీ హెల్కర్ (రేష్వా సొసైటీ), సజ్జన్ భజంకా (సెంచురీ ప్లైబోర్డ్స్)

# జీసీసీ విస్తరణ.. 1800 కొత్త ఉద్యోగాలు!



భాగ్యనగరానికి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పెట్టుబడులు వచ్చేలా చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో స్విట్జర్లాండుకు చెందిన అతిపెద్ద ఆర్థిక సేవల సంస్థ హైదరాబాద్‌లో తమ వ్యాపార విస్తరణ చేపడుతోంది. భారీగా పెట్టుబడులు పెడుతోంది. హైదరాబాద్ మహానగరం వేగంగా విస్తరిస్తుండడం, అన్ని రకాల మౌలిక వసతులు, మానవ వనరులు అందుబాటులో ఉన్న క్రమంలో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద సంస్థలు మొగ్గు చూపుతున్నాయి. ఇటీవలే దావోస్ వేదికగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా తెలంగాణ ప్రభుత్వం లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకున్న సంగతి తెలిసింది. ఇప్పుడు మరో సంస్థ భారీగా పెట్టుబడులు పెడుతోంది. అదే స్విట్జర్లాండుకు చెందిన అతిపెద్ద ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ యూబీఎస్. ఈ సంస్థ హైదరాబాద్‌లో తమ వ్యాపార విస్తరణ చేపడతామని ప్రకటించింది. హైదరాబాద్‌లోని తమ జీసీసీ (గ్లోబల్ కేపబులిటీ సెంటర్) విస్తరిస్తామని యూబీఎస్ ఇండియా ఛైర్మన్ హరాల్డ్ ఎగ్గెర్ వెల్లడించారు. జూరిచ్‌లో కాన్ఫెడరేషన్ సూస్సే అండ్ స్విట్జర్లాండ్ ఇన్నోవేషన్ ప్రత్యేకంగా ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్నర్‌షిప్ అగ్రిమెంట్ పెట్టుబడుల సదస్సు నిర్వహించింది. ఇందులో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రితో సమావేశమైనట్లు యూబీఎస్ ఇండియా ఛైర్మన్ తెలిపింది. ఈ క్రమంలోనే ఒప్పందం కుదిరినట్లు చెప్పారు. దీని ప్రకారం వచ్చే రెండేళ్లలో హైదరాబాద్ జీసీసీ విస్తరిస్తామని తెలిపారు. దీని ద్వారా కొత్తగా 1800 మందికి ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఫైనాన్స్ సహా ఇతర కీలకమైన విభాగాల్లో యూబీఎస్ నిర్వహిస్తున్న కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు ఈ జీసీసీ కేంద్రాన్ని విస్తరిస్తున్నట్లు హరాల్డ్ ఎగ్గెర్ తెలిపారు. నైపుణ్యవంతులైన మానవ వనరుల లభ్యత, ఇతర సానుకూలతలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

మరోవైపు.. భారత్‌లో ఇప్పటి వరకు ఏర్పాటైన జీసీసీల్లో 11 శాతం హైదరాబాద్‌లోనే ఉండడం విశేషం. భవిష్యత్తులో మరెన్నో జీసీసీ కేంద్రాలను హైదరాబాద్ ఆకర్షిస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని చెప్పారు. హైదరాబాద్‌లో మొత్తం 40 ఎకరాల్లో కొత్త డేటా కేంద్రం నెలకొల్పుతామని కంట్రోల్ ఎస్ కంపెనీ ఛైర్మన్ శ్రీధర్ పిన్నపు రెడ్డి ఇటీవలే తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న చందనవెల్లి ఇండస్ట్రీయల్ పార్కులో ఈ డేటా కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ డేటా కేంద్రం సామర్థ్యం 600 మెగావాట్లు ఉంటుందన్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్న డేటా సెంటర్ల సామర్థ్యం 52 మెగావాట్లేనని, తమ కొత్త సెంటర్ అమలులోకి వస్తే ఒక్కసారిగా సామర్థ్యం పెరుగుతుందన్నారు. అతి పెద్ద డేటా కేంద్రం అందుబాటులోకి వచ్చినట్లయితే హైదరాబాద్ ఐటీ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదునిక శీతలీకరణ వ్యవస్థలతో పర్యావరణ హితంగా ఈ కొత్త డేటా కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# ఉద్యోగులకు స్విగ్గీ మరో జాక్‌పాట్..

ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ మరోసారి తమ ఉద్యోగులకు జాక్‌పాట్ ప్రకటించింది. దీంతో పదుల సంఖ్యలో ఉద్యోగులకు కోట్లలో ప్రయోజనం చేకూరనుంది. మరోసారి ఎంప్లాయీస్ స్టాక్ ఆప్షన్ ప్లాన్ ఇస్తోంది. గతేడాది నవంబర్‌లోనే ఈఎస్‌ఓపీఎస్ ఇవ్వగా మరోసారి రూ.1171 కోట్లు విలువైన షేర్లు ఇస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

దేశీయ దిగ్గజ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థల్లో ఒకటైన స్విగ్గీ తమ ఉద్యోగులకు మరోసారి జాక్‌పాట్ ప్రకటించింది. తమ ఈ మేరకు గత గురువారం జనవరి 25వ తేదీనే స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో ఈ వివరాలు వెల్లడించింది.

'స్విగ్గీ ఈఎస్‌ఓపీ ప్లాన్ 2015, స్విగ్గీ ఈఎస్‌ఓపీ ప్లాన్ 2021లో భాగంగా మరోసారి అర్హులైన ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్స్ ఇచ్చేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. అర్హులైన వారికి మొత్తంగా 2,61,93,411 ఈక్విటీ షేర్లు కేటాయించనున్నాం' అని ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది. దీంతో స్విగ్గీ పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్ రూ.2.23



సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు షేర్లు కేటాయిస్తున్నట్లు తెలిపింది. ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా ఈ షేర్లు ఇస్తోంది. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న వారితో పాటుగా అర్హులైన కొందరు ఉద్యోగులకు సైతం ఈఎస్‌ఓపీ కింద షేర్లు కేటాయిస్తున్నట్లు సమాచారం. దీంతో పదుల సంఖ్యలో ఉద్యోగులు ఒక్కసారిగా కోటీశ్వరులుగా మారిపోనున్నారు. ఆ వివరాలు తెలుసుకుందాం.

ఫుడ్ డెలివరీ మేజర్ స్విగ్గీ గతేడాది 2024, నవంబర్ నెలలోనే సుమారు 500 మంది అర్హులైన ఉద్యోగులకు ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా షేర్లు కేటాయించిన సంగతి తెలిసిందే. రెండు నెలల వ్యవధిలోనే మరోసారి ఈఎస్‌ఓపీ ప్రకటించింది. వివిధ ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ స్కీమ్స్ ద్వారా 2.61 కోట్ల షేర్లు కేటాయిస్తున్నట్లు స్విగ్గీ ప్రకటించింది. కోట్ల నుంచి రూ.2.26 కోట్లకు పెరుగుతుందని తెలిపింది. స్విగ్గీ మొత్తంగా మూడు ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్స్ తీసుకొచ్చింది. అందలో 2015, 2021, 2024 ఉన్నాయి. మొత్తంగా 230 మిలియన్ షేర్లను కేటాయిస్తోంది.

ఈ క్రమంలో స్విగ్గీ షేరు ధర గత శుక్రవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ముగిసే నాటికి రూ.448.85 వద్ద స్థిరపడింది. ఈ సారి ఎంప్లాయీస్ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ ద్వారా కేటాయిస్తున్న 2.61 కోట్ల షేర్లు ఇస్తుండగా వాటి మొత్తం విలువ రూ.1171 కోట్లుగా ఉంటుందని తెలిపింది. మరోవైపు.. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్త తరం కంపెనీల్లో చాలా వరకు ఈఎస్‌ఓపీ బైబ్యాక్స్ చేపట్టాయి. అందులో స్విగ్గీ, మీషో, పర్పుల్, అర్బన్ కంపెనీ, వాట్ ఫిక్స్, పాకెట్ ఎఫ్ఎమ్, దెహాత్, మైగేట్ వంటివి ఉన్నాయి.

## గ్రీన్‌లాండ్ కోసం డెన్మార్క్ ప్రధానికి బెదిరింపులు

అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన కొన్ని రోజులకే డొనాల్డ్ ట్రంప్.. ఇతర దేశాలపై బల ప్రదర్శనకు దిగుతున్నారు. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తానని ట్రంప్ ఫోన్‌కాల్‌లో హెచ్చరించినట్టు ఆ కథనం పేర్కొన్నది. ఇటీవల వీరిద్దరి మధ్య 45 నిమిషాలపాటు సాగిన ఫోన్ కాల్ సంభాషణలో అధ్యక్షుడు ట్రంప్ తన అభిప్రాయాలను ఘాటైన స్వరంతో వినిపించారని సంబంధిత అధికారులు చెబుతున్నారు. గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ మాటల్ని డెన్మార్క్ ప్రధాని తోసిపుచ్చటంతో, ట్రంప్ మాటల ధోరణి వేరే విధంగా మారిందని, ఒక దశలో బెదిరింపులకు పాల్పడ్డారని ఆ అధికారులు పేర్కొన్నారు. ఇద్దరి మధ్యా వాగ్వాదం కూడా చోటుచేసుకుందని, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నామని ట్రంప్ చెప్పినట్టు సమాచారం. అయితే దానిని అమ్మడంపై తమకు ఎలాంటి ఆసక్తి లేదని డెన్మార్క్ ప్రధాని సమాధానమిచ్చారట. ఫోన్‌కాల్‌లో ట్రంప్ సంభాషించిన తీరుకు తాము దిగ్భ్రాంతికి గురయ్యామని అధికారులు వెల్లడించారు. డెన్మార్క్ తిరస్కరణతో అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

# ఢిల్లీ కర్తవ్యపథ్‌లో .. ప్రత్యేక ఆకర్షణగా ఏపీ శకటం

దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు జరుగుతున్నాయి. ఇక రాజధాని ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా సాగుతున్నాయి. మరోవైపు.. దేశం మొత్తం జెండా పండుగను జరుపుకుంటున్నారు. ఇక ఢిల్లీ రిపబ్లిక్ డే పరేడ్‌లో దేశంలోని సాంస్కృతిక గొప్పతనాన్ని, సైనిక శక్తిని ప్రదర్శించనున్నారు. ఇందుకు ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీ సహా కీలక ప్రాంతాల్లో పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

76%ష్ట్ర తీవజూబఎశ్రీఅఓ ఝఎ జూఝతీఝఎవ ఫ్ ఝతీఝజఝ జూఫ్ష్ట్ర శ్రీఅజవ బజూఝ్ఫవం%: భారతదేశం ఇవాళ 76వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటోంది. ఇందుకోసం ముమ్మరంగా దేశవ్యాప్తంగా ఏర్పాట్లు చేశారు. రిపబ్లిక్ డేలో నిర్వహించే పరేడ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ పరేడ్‌లో దేశంలోని సాంస్కృతిక గొప్పతనం, సైనిక శక్తిని ప్రపంచం మొత్తం ప్రదర్శించనున్నారు. ఈ పరేడ్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షత వహిస్తున్నారు.

ఇక రిపబ్లిక్ డేలో ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఏటికొప్పాక బొమ్మల శకటం ఈ పరేడ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏటికొప్పాక బొమ్మలు.. ఆంధ్రప్రదేశ్ కీర్తిని విశ్వవ్యాప్తం చేశాయి. సాధారణ కర్రతో తయారు చేసే ఈ ఏటికొప్పాక బొమ్మలు.. దేశవిదేశాల్లోనూ ఏపీ సృజనాత్మకతను చాటి చెబుతున్నాయి. ఎటు చూసినా నునుపుగా ఉండే ఈ కళాఖండాలు ఎన్నో ఏళ్లుగా చిన్న పిల్లలకు ఆట బొమ్మలుగా ఉంటున్నాయి. చివరికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఈ ఏటికొప్పాక బొమ్మలను చూసి మైమరిచిపోయారు.



ఈసారి 'స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్' (సువర్ణ భారతం: వారసత్వం, అభివృద్ధి) థీమ్‌తో రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహిస్తున్నారు. ఈ పరేడ్‌లో మొత్తం 31 శకటాలు, 18 మార్చింగ్ కంటింజెంట్లు, 15 బ్యాండ్లు పాల్గొన్నాయి. అదనంగా దాదాపు 5 వేల మంది కళాకారులు 45 నృత్యరీతులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. యాంటీ డ్రోన్ వ్యవస్థలు, ఆర్మీ హెలికాప్టర్లు, భద్రతా సిబ్బంది గస్తీ నిర్వహిస్తున్నాయి. ఈ పరేడ్‌లో టీ–90 భీష్మ ట్యాంక్, బ్రహ్మోస్ క్షిపణి వంటి అత్యాధునిక సైనిక హార్డ్‌వేర్‌లతో పాటు, స్వదేశీ తయారీ యుద్ధ ట్యాంకులు, విమానాలను ప్రదర్శించారు. ఇండోనేషియాకు చెందిన 152 మంది సాయుధ దళాల సభ్యులు ప్రత్యేక కవాతులో పాల్గొన్నారు. సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 148 మంది మహిళా కవాతు బృందం ఈ రిపబ్లిక్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మాజీ సైనికులు పద్మశ్రీ సుబేదార్ మురళీకాంత్ పెట్కర్, గౌరవ కెప్టెన్ జితు రాయ్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. జనవరి 29వ తేదీన విజయ్ చౌక్‌లో నిర్వహించే బీటింగ్ రిట్రీట్ కార్యక్రమంతో రిపబ్లిక్ వేడుకలు ముగియనున్నాయి.

ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఈ ఏడాది ముఖ్య అతిథిగా రిపబ్లిక్ డే వేడుకలకు హాజరయ్యారు. సుసంపన్నమైన సాంస్కృతిక వైవిధ్యం, ఏకత్వం, సమానత్వం, అభివృద్ధి, సైనిక పరాక్రమాల సంబంధించిన సమ్మేళనం ఆ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో కనిపిస్తోంది. ఇక ఈ రిపబ్లిక్ డే వేడుకలను వీక్షించేందుకు దాదాపు 10 వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం కల్పించారు.

ఇక 76వ రిపబ్లిక్ డే సందర్భంగా దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అని ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయులైన మహిళలు, పురుషులకు హృదయ పూర్వక నమస్కారాలు అంటూ పేర్కొన్నారు.

మన ప్రజాస్వామ్యం, గౌరవం, ఐక్యత పునాది మీద సాగుతున్న ఈ మహోన్నత ప్రస్థానాన్ని గుర్తుచేసుకునే సందర్భం ఇదేనని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక రోజు అని.. మన రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు.. మరింత బలమైన, సమృద్ధిగా ఉండే భారతదేశాన్ని నిర్మించేందుకు మనం చేసే ప్రయత్నాలను పెంపొందించాలని ఆకాంక్షించారు.

# నా ఇన్‌స్టాగ్రామ్ హ్యాక్ అయింది..

ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన కనిపిస్తోంది. అయితే తాజాగా మోనాలిసా ఒక కొత్త వీడియోను రిలీజ్ చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్ అయినట్లు ఆ వీడియోలో మోనాలిసా వెల్లడించింది. మరోవైపు.. మహా కుంభమేళాకు వచ్చిన భక్తులు.. తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టడంతో స్వగ్రామానికి వెళ్లిపోయిన మోనాలిసా.. తన ఇల్లుకు సంబంధించిన వీడియోను తాజాగా ట్విటర్‌లో షేర్ చేసింది. గత కొన్ని రోజులుగా ఓ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చూసినా.. ఏ మీడియాల్లో చూసినా మోనాలిసా భోస్లే ఫోటోలు, వీడియోలే వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు ఆమె ఫోటోలు, వీడియోలను తెగ వైరల్ చేస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ తీసిన వీడియో తెగ వైరల్ కాగా.. అందులో ఉన్న మోనాలిసా.. అందరి దృష్టిని ఆకర్షించింది. తేనెకళ్లు, డస్కీ స్కిన్, స్వచ్ఛమైన చిరునవ్వుతో యూత్‌ను మత్తెక్కిస్తోంది. దీంతో మహా కుంభమేళాకు వెళ్లిన భక్తులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, మీడియా ప్రతినిధులు.. మోనాలిసా వెంటపడుతున్నారు. ఈ క్రమంలోనే అక్కడికి వచ్చే వారి తాకిడి తట్టుకోలేక మోనాలిసా తండ్రి ఆమెను తమ స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు పంపించేశారు. ఈ క్రమంలోనే ఇటీవలె తన స్వస్థలానికి వెళ్లిన మోనాలిసా.. తన సోషల్ మీడియా అకౌంట్‌ను ఎవరో హ్యాక్ చేశారని తెలిపింది. తనను సపోర్ట్ చేస్తూ.. తనపై ప్రేమ చూపిస్తున్న వారందరికీ మోనాలిసా థ్యాంక్స్ చెప్పింది. ఈ క్రమంలోనే తన గ్రామం, తన ఇల్లు గురించి వివరించింది. తమ కుటుంబం నివసించే ఇల్లు ఎలా ఉందో అందులో చూపించింది. అది మా సొంత ఇల్లు అని.. ఆ గ్రామంలో 100 మందికి పైగా జనం ఉంటున్నారని పేర్కొంది. తాను మహా కుంభమేళాలో పూసల దండలు, రుద్రాక్షలు అమ్మడానికి ప్రయాగ్‌రాజ్ వెళ్లినట్లు చెప్పింది. అయితే తాను సోషల్ మీడియాలో ఓవర్‌నైట్‌లో వైరల్ అయి.. సెలబ్రిటీని కావడంతో అక్కడ దండలు అమ్మడం కుదరలేదని చెప్పింది. ఒకానొక దశలో తనను కాపాడటం కూడా తన కుటుంబ సభ్యులకు కష్టంగా మారిందని తెలిపింది. అదే సమయంలో ప్రస్తుతం తన ఇన్‌స్టాగ్రామ్ ఐడీని కూడా ఎవరో హ్యాక్ చేశారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తన ఐడీని హ్యాక్ చేసిన తిరిగి ఇవ్వాలని.. తాను ఇన్‌స్టాగ్రామ్ నుంచి ఎంతో కొంత సంపాదించాలనుకున్నానని మోనాలిసా వెల్లడించింది. తనకు సోషల్ మీడియాలో సపోర్ట్ చేస్తున్న ప్రతీ ఒక్కరికీ మోనాలిసా ధన్యవాదాలు తెలిపింది. అన్ని పరిస్థితులు బాగుంటే మరోసారి కుంభమేళాకు వస్తానని మోనాలిసా స్పష్టం చేసింది. ఇటీవల మహా కుంభమేళాలో వైరల్ అయిన మోనాలిసాను చూసేందుకు అక్కడికి వెళ్లిన యూత్, భక్తులు, మీడియా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు తెగ వెంటపడ్డారు. ఆమెతో ఫోటోలు దిగేందుకు, ఇంటర్వ్యూలు తీసుకునేందుకు ఎగబడ్డారు. ఆమె ఎక్కడికి వెళ్లినా వెంబడిస్తూ.. తెగ ఇబ్బంది పెట్టారు. దీంతో ఆమె వ్యాపారం తగ్గిపోయింది. ఇక మోనాలిసాను కాపాడుకునేందుకు ఆమె కుటుంబ సభ్యులు ఎప్పుడూ వెంట ఉండటంతో వాళ్ల వ్యాపారం కూడా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో ఆమె అక్కడే ఉంటే పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని భావించిన మోనాలిసా కుటుంబం ఆమెను తమ స్వగ్రామానికి పంపించేశారు. వల ఆమె రైలులో ఇంటికి వెళ్తూ.. వీలైతే మళ్లీ కుంభమేళాకు వస్తానని తెలిపింది.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో 'ఫింగర్ ప్రింట్' ట్విస్ట్..!

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ దాడి కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో అరెస్టైన నిందితుడి ఫింగర్ ప్రింట్‌తో సైఫ్ నివాసం నుంచి సేకరించిన 19 నమూనాలతో సరిపోలడం లేదని విశ్వసనీయ వర్గాల సమాచారం. సైఫ్ ఇంటి నుంచి సేకరించిన నమూనాలను సీఐడీ ఫింగర్ ప్రింట్ బ్యూరోకు ముంబయి పోలీసులు పంపినట్టు తెలిపాయి. మొత్తం 19 నమూనాలను నిందితుడు షరీఫుల్ వేలిముద్రలతో సరిపోల్చగా.. ఏ ఒక్కటీ మ్యాచ్ కాలేదని తెలిసింది. దీంతో మరికొన్ని నమూనాలను పరీక్షల కోసం పోలీసులు సేకరించనున్నారు.

బంగ్లాదేశ్ జాతీయుడు షరీఫుల్ ఫకీర్ (30)ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జనవరి 15న అర్ధరాత్రి సైఫ్ అలీఖాన్ ఇంటిలోకి చొరబడిన నిందితుడు.. ఆయనపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. సైఫ్‌ను ఆరుచోట్ల పొడవ.. వెన్నుముక సమీపంలో బలమైన గాయమైంది. కారు డ్రైవర్ అందుబాటులో లేకపోవడంతో ఆటోలోనే సైఫ్‌ను లీలావతి ఆసుపత్రికి తరలించారు. కత్తి పోటుకు వెన్నుముక నుంచి ద్రవం కూడా బయటకు వచ్చినట్టు వైద్యులు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న సైఫ్.. గత మంగళవారం ఇంటికి చేరుకున్నారు. నిందితుడు షరీఫుల్ బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి అక్రమంగా చొరబడి.. తన పేరును విజయ్ కుమార్‌గా మార్చుకున్నాడు. అయితే, ఓ వ్యక్తి తనకు నకిలీ పత్రాలతో భారత పౌరసత్వం ఇప్పించడానికి డబ్బులు అడిగాడని, అందుకే సైఫ్ ఇంటికి చోరీకి వెళ్లానని నిందితుడు విచారణలో వెల్లడించారు. ఈ క్రమంలో ఆ వ్యక్తి ఎవరు? అని పోలీసులు ఆరా తీస్తున్నారు.

సైఫ్ నివాసంలోని సీసీటీవీ కెమెరాలో రికార్డయిన నిందితుడిని గుర్తించడంలో సహాయం కోసం పశ్చిమ రైల్వేను ముంబయి పోలీసులు సంప్రదించారని ఆ వర్గాలు తెలిపాయి. నిందితుడు బాంద్రా స్టేషన్‌లో రైలు ఎక్కాడని, రైల్వే ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను ఉపయోగించి నిందితుడితో



సరిపోలిన కొంతమంది అనుమానితులను షార్ట్‌లిస్ట్ చేశాయని తెలిసింది. అనుమానితుడు ఆ భవనం నుంచి బయటకు వస్తున్న దృశ్యాలు అస్పష్టంగా ఉండటం వల్లే ఇలా జరిగిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా షరీఫుల్‌ను అరెస్టు చేయగా.. కేసులో మరిన్ని బలమైన సాక్ష్యాలను సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు.

# 'బ్యాడ్ బాయ్ కార్తిక్' అంటూ వస్తున్న నాగశౌర్య



యువ హీరో నాగశౌర్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. గతంలో ఆయన నటించిన పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ఉన్నాడు. ఈ క్రమంలోనే వరుస సినిమాలను ఓకే చేస్తున్నాడు. కొత్త దర్శకుడు రామ్ దేశిన డైరెక్షన్‌లో నాగశౌర్య ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీవైష్ణవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది.

అయితే నేడు నాగశౌర్య బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. ఈ చిత్రానికి 'బ్యాడ్ బాయ్ కార్తిక్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా విభిన్నమైన కథతో దీనిని తెరకెక్కిస్తున్నారు. శౌర్య యాంగ్రీ లుక్‌లో కనిపించారు. ఇప్పటికే అరవైశాతం చిత్రీకరణ పూర్తయిందని, హై ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇదని, నాగశౌర్య పాత్ర గతంలో చూడని విధంగా పవర్‌ఫుల్‌గా ఉంటుందని మేకర్స్ తెలిపారు.



# ఛత్రపతి శంభాజీగా విక్కీ కౌశల్..

మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా వస్తున్న చిత్రం ఛావా. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రెస్టీజీయస్ ప్రాజెక్ట్ ఛావా. నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. రష్మిక మందన్నాకథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా వాలంటైన్స్ డే కానుకగా.. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఛత్రపతి శివాజీ మహరాజ్ మరణానంతరం మరాఠా సామ్రాజ్యానికి రాజుగా నియమితులవుతాడు శివాజీ కుమారుడు శంభాజీ మహరాజ్. అయితే శంభాజీని చంపి మరాఠాను దక్కించుకోవాలని చూస్తాడు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు. ఈ క్రమంలోనే ఏం జరిగింది అనేది తెలియాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. చాలా రోజుల తర్వాత బాలీవుడ్ నుంచి హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి.

# రాంచరణ్ ఆర్‌సీ 16 టైటిల్ ఇదేనట..



టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ ప్రస్తుతం రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో చేస్తున్న ఆర్‌సీ 16 . షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా మూడో షెడ్యూల్ జనవరి 27 నుంచి హైదరాబాద్‌లో మొదలు కానుందని వార్తలు కూడా వచ్చాయి. టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ ప్రస్తుతం రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో చేస్తున్న ఆర్‌సీ 16 సినిమా కాగా.. మరొకటి సుకుమార్ డైరెక్షన్‌లో రాబోతున్న ఆర్‌సీ 17 ప్రాజెక్ట్. ప్రస్తుతానికి అభిమానులు, మూవీ లవర్స్ ఫోకస్ అంతా బుచ్చి బాబు డైరెక్షన్‌లో చేస్తున్న సినిమాపైనే ఉంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా మూడో షెడ్యూల్ జనవరి 27 నుంచి హైదరాబాద్‌లో మొదలు కానుందని వార్తలు కూడా వచ్చాయి. తాజాగా బుచ్చిబాబు టీం ఈ సినిమాకు అనే టైటిల్‌ను ఫిక్స్ చేసిందని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. త్వరలోనే అధికారికంగా టైటిల్ అనౌన్స్‌మెంట్ ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమాకు ఫిక్స్ చేసిన టైటిల్ ఆసక్తిని పెంచుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. జాన్వీకపూర్‌కు దేవర తర్వాత తెలుగులో ఇది రెండో సినిమా. ఆర్‌సీ 16 షూటింగ్‌ను జులైకల్లా పూర్తి చేసి.. దసరా లేదా డిసెంబర్ మొదటి వారంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి తంగలాన్ ఫేం ఏగన్ ఏకాంబరం కాస్ట్యూమ్ డిజైనర్ పనిచేస్తున్నాడు.

ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్–మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఏఆర్ రెహమాన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తున్నాడు.

# ఆటో డ్రైవర్ భజన్ సింగ్‌ను కలిసిన సైఫ్ అలీ ఖాన్



ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై తన ఇంట్లో ఓ దుండగడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు. ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై తన ఇంట్లో ఓ దుండగడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు. దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాను ఇంటికి పిలిపించుకుని కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ కుర్తా మొత్తం రక్తంతో తడిసిపోయిందని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే.

పదునైన ఆయుధంతో.. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

# నెక్ట్స్ ప్లాన్ ఏంటి.?



హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇప్పటివరకు ఏ కొత్త సినిమాను పట్టాలెక్కించలేదు. లైన్‌లో ఇప్పటికే మూడు ప్రాజెక్ట్‌లు ఉండగా.. ఇందులో ముందు ఏది సెట్స్ మీదకి వెళుతుందో తెలియని పరిస్థితి. గతేడాది సంక్రాంతికి హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ . తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టించడమే కాకుండా వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం హన్‌మాన్ సినిమాకు సీక్వెల్ వస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'జై హనుమాన్' అంటూ ఈ సినిమా రానుండగా.. ఇప్పటికే ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుని షూటింగ్‌కి రెడీగా ఉంది. అయితే హన్‌మాన్ తర్వాత ప్రశాంత్ నుంచి ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా సెట్స్ మీదకి వెళ్లలేదు.

హన్‌మాన్ అనంతరం బాలీవుడ్ నటుడు రణ్వీర్ సింగ్‌తో కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ స్టార్ట్ చేశాడు ప్రశాంత్. అయితే ఈ ప్రాజెక్ట్ అనుకొని కారణాల వలన క్యాన్సిల్ అయ్యింది. దీని తర్వాత కన్నడ నటుడు రిషబ్ శెట్టితో జై హన్‌మాన్, నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో డెబ్యూ సినిమాని ప్లాన్ చేశాడు. అయితే ఈ రెండు ప్రాజెక్టుల అనౌన్స్‌మెంట్ వచ్చి కనీసం నాలుగు నెలలకి పైగా అవుతున్న ఇప్పటివరకు అప్‌డేట్ లేదు. మరోవైపు హనుమాన్ తర్వాత జాంబీరెడ్డి సీక్వెల్ తీసే ఆలోచనలో ప్రశాంత్ ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌పై కూడా క్లారిటీ లేదు. గత ఏడాది నుంచి సెట్స్ మీదకి వెళ్లకుండా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ఏడాది అయిన తన ప్రాజెక్ట్‌లను ఫినిష్ చేస్తాడా అని ఆయన ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

# పరదా టీజర్ వచ్చేసింది



కోవిడ్ లాక్‌డౌన్ టైంలో సినిమా బండి అంటూ వచ్చి హిట్ అందుకున్నాడు దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల. రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై సూపర్ హిట్ అందుకుంది. గతేడాది టిల్లు స్క్వేర్‌తో బ్లాక్ బస్టర్ అందుకుంది అందాల భామ అనుపమ పరమేశ్వరన్.ఇప్పుడు ఆమె లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'పరదా'. ఈ సినిమాకు లాక్‌డౌన్‌లో సినిమా బండిఅంటూ వచ్చి హిట్ అందుకున్న ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటి దర్శన.. సంగీత ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి.

# ఆ కారణంతోనే చేయలేకపోయా



నేషనల్ అవార్డు విన్నర్ నిత్య మీనన్ తలైవి జయలలిత బయోపిక్‌లో నటిస్తున్నట్లు లాక్ డౌన్ ముందు ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఐరెన్ లేడీ' పేరుతో ప్రియదర్శని అనే దర్శకురాలు ఈ సినిమాను తెరకెక్కించనున్నట్లు మేకర్స్ తెలిపారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ ఆగిపోవడానికి గల కారణాన్ని తెలిపింది.

దిగ్గజ నటి, దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలితబయోపిక్‌లో నేషనల్ అవార్డు విన్నర్ నిత్య మీనన్ నటించబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'ది ఐరెన్ లేడీ'పేరుతో ప్రియదర్శని అనే దర్శకురాలు ఈ సినిమాను తెరకెక్కించనున్నట్లు మేకర్స్ తెలిపారు. దీనికి సంబంధించి ఫస్ట్ లుక్‌ని కూడా విడుదల చేసింది చిత్రబృందం. అయితే అనుకొని కారణాల వలన ఈ ప్రాజెక్ట్ మధ్యలోనే ఆగిపోయింది. కాగా ఈ చిత్రం ఆగిపోవడానికి గల కారణాన్ని తాజాగా వెల్లడించింది నటి నిత్య.

తలైవి జయలలిత బయోపిక్ చేయాలని మేం ఎంతో ఆశపడ్డాం. దీనికి సంబంధించి నా ఫస్ట్ లుక్ కూడా చిత్రబృందం విడుదల చేసింది. అయితే మా సినిమా ప్రకటించిన వెంటనే 'తలైవి' అని సినిమా వచ్చింది. కంగనా రనౌత్ నటించిన ఈ చిత్రం నేరుగా థియేటర్లలోనే విడుదలయ్యింది. అయితే ఈ సినిమా వచ్చాక మేం కూడా అదే కథతో వస్తే రిపీటవుతుంది కదా అని సందేహించాం. కానీ మా నాన్న మాత్రం జయలలిత బయోపిక్‌లో కచ్చితంగా నటించమని అడిగారు. ఈ క్రమంలోనే ఏం చేయాలా అని ఆలోచిస్తుండగా.. రమ్య కృష్ణ క్వీన్ అంటూ జయలలిత బయోపిక్ వెబ్ సిరీస్ వచ్చింది. దీంతో ఒకే కథతో ఇప్పటికే రెండు సినిమాలు వచ్చాక.. మేం కూడా చేస్తే కచ్చింతంగా రిపీట్ అవుతుందని అనుకుని ఈ ప్రాజెక్ట్‌ని మధ్యలోనే ఆపేశాం అంటూ నిత్య మీనన్ వెల్లడించింది. గతేడాది తిరుచిత్రబలం సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న ఈ భామ.. ఆ తర్వాత వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతుంది. ఇటీవల నిత్య కథానాయికగా నటించిన తమిళ చిత్రం 'కాదలిక్క నేరమిల్లై' సినిమా సంక్రాంతి కానుకగా విడుదలైంది. జయం రవి హీరోగా నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ మిక్స్‌డ్ టాక్‌తో రన్ అవుతుంది. ప్రస్తుతం ధనుష్ దర్శకత్వంలో వస్తున్న 'ఇడ్లీ కడై' అనే సినిమాలో నటిస్తుంది ఈ భామ.

# ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరగడం లేదు

ఐటీ అధికారులు మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్‌లో సోదాలు కొనసాగిస్తున్నారని తెలిసిందే. నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంట్లో కూడా తనిఖీలు చేపట్టారు.

ఐటీ అధికారులు మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్‌లో సోదాలు కొనసాగిస్తున్నారని తెలిసిందే. నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంట్లో కూడా తనిఖీలు చేపట్టారు. మరోవైపు దిల్ రాజు సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ.. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారని వార్తలు వచ్చాయని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐటీ దాడులపై దిల్ రాజు స్పందించారు. ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదన్నారు. ఇండస్ట్రీ మొత్తం ఐటీ దాడులు కొనసాగుతున్నాయని ఓ ప్రకటనలో తెలియజేశారు. ఐటీ అధికారులు మంగళవారం హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. సినిమాలకు పెట్టుబడులు.. వచ్చిన ఆదాయం ఇతర అంశాలపై దిల్ రాజును ప్రశ్నించగా%ొ% తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు సమాచారం. ఇప్పటికే ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై ఆరాతీస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం.. సోదాల్లో భాగంగా ఇప్పటికే ఐటీ అధికారులు దిల్ రాజు భార్య తేజస్వినిని బ్యాంక్‌కు తీసుకెళ్లారు. ఈ విషయమై తేజస్విని మాట్లాడుతూ.. బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని చెప్పారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001